


Truth of News
RNI NO : APTEL/25/A0239
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS
irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 222 | మంగళవారం 03 ఫిబ్రవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi

# ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మోడీ పేరుపై చర్చించాల్సిందే



- సర్ ప్రజాస్వామ్యానికి ముప్పు : సీపీఐ(ఎం) ఎంపీ శివదాసన్
- పలుమార్లు అంతరాయాలతో వాయిదా పడిన లోక్‌సభ
- ఉభయ సభల్లోనూ రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ

న్యూఢిల్లీ - సూర్య వాస్తవం

ఆదివారం కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించిన తర్వాత సోమవారం సమావేశమైన పార్లమెంట్ ఉభయ సభలు రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసే తీర్మానంపై చర్చ ప్రారంభించాయి. లోక్‌సభలో సోమవారం నుంచి బుధవారం వరకు దీనిపై చర్చకు కేటాయించగా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 11న సమాధానమిస్తారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మోడీ పేరు, జాతీయ భద్రత, రాజకీయ హింస, జవాబుదారీతనం వంటి అంశాలపై సభలో గందరగోళం చోటు చేసుకుంది. రాష్ట్రపతి ప్రసంగంపై చర్చ కొనసాగుతుండగా పలుసార్లు సభకు అంతరాయాలు కలిగాయి.

**ఎప్‌స్టీన్ ఫైల్స్‌పై చర్చకు వాయుదా తీర్మానం**

గత కొంతకాలంగా ఎప్‌స్టీన్ ఫైల్స్ వ్యవహారం ప్రపంచ రాజకీయాలను కుదిపేస్తుంది. తాజాగా ఆ ఫైల్స్‌లో భారత ప్రధాని మోడీ పేరు బయటపడటంతో దుమారం రేగింది. అయితే ఎప్‌స్టీన్ సంబంధిత డాక్యుమెంట్లలో ప్రధాని మోడీ పేరు ప్రస్తావనపై వివరణ ఇవ్వాలని ఆప్ ఎంపీ సంజరు సింగ్ డిమాండ్ చేశారు. ఎప్‌స్టిన్ ఫైల్స్‌లో మోడీ పేరు ప్రస్తావనపై చర్చించేందకు వీలుగా వాయిదా

- మిగతా 2లో..



అసలు విషయాలు బయటికొస్తాయని

# నా ప్రసంగాన్ని అడ్డుకున్నారు

## - రాహుల్ గాంధీ

హైదరాబాద్ - సూర్య వాస్తవం

భారత సరిహద్దుల్లోకి చైనా సైన్యం చొరబడుతోందనే మాటలు తాను చెప్పినవి కావని, స్వయంగా ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసినవేనని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

- వైసీపీపై చంద్రబాబు ఫైర్
- అధికారం కోల్పోయామనే అసహనంతో రెచ్చగొట్టేందుకు యత్నం
- ఆ పార్టీ ట్రాప్ లో పడొద్దంటూ పార్టీ నేతలకు సూచన
- మంత్రులు, టీడీపీ సీనియర్ నేతలతో సీఎం టెలీకాన్ఫరెన్స్



అమరావతి- సూర్య వాస్తవం

ఆంధ్రప్రదేశ్‌లో అలజడి సృష్టించాలని, హింసను ప్రేరేపించాలని వైసీపీ ప్రయత్నిస్తోందని ముఖ్యమంత్రి చంద్ర బాబు ఆరోపించారు. ఇందులో భాగం గానే రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తోందని... ఆ ట్రాప్ లో పడొద్దని టీడీపీ నేతలకు ఆయన సూచించారు. ఈ మేరకు మంత్రులు, పార్టీ సీనియర్ నేతలతో ఆయన సోమవారం ఉదయం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అధికారం కోల్పోయామనే అసహనంతోనే వైసీపీ రెచ్చగొట్టాలని చూస్తోందని చంద్రబాబు చెప్పారు. అందుకే ఆ పార్టీ నేతలు బూతులు మాట్లాడుతున్నారని, సంయమనం పాటించాలని చెప్పారు. ఈ టెలికాన్ఫరెన్స్ లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ రెచ్చగొట్టే చర్యలకు దిగుతోందన్న చంద్రబాబు.. ఆ పార్టీ ఉచ్చులో పడి టీడీపీ శ్రేణులు సంయమనం కోల్పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత సీనియర్ నేతలదేనని చెప్పారు. హింస, విధ్వంసం, అవినీతి పునాదులపై వైసీపీ పుట్టిందని, ఆ పార్టీ ట్రాప్‌లో పడితే వారికీ మనకూ తేడా ఉండదని అన్నారు. ఈ సందర్భంగా తప్పుచేసిన ప్రతి ఒక్కరినీ చట్టపరంగా శిక్షించి తీరుతామని

- మిగతా 2లో..



# కాసుల కక్కుర్తితోనే తిరుమలలో అపచారం

## - జనసేన అధినేత పవన్

అమరావతి- సూర్య వాస్తవం

కాసులకు కక్కుర్తిపడి వైసిపి నాయకులు తిరుమలలో అపచారానికి పాల్పడ్డారని, నిబంధనలు అడ్డగోలుగా మార్చేసి టన్నుల కొద్దీ కల్తీ నెయ్యి కొనుగోలు చేసి ప్రసాదాల్లో కలిపేశారని జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. మంగళగిరిలోని జనసేన ప్రధాన కార్యాలయంలో ఆ పార్టీ జనరల్ బాడీ సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్

- మిగతా 2లో..



# కనీస వేతనాల పిటిషన్‌ను పునఃపరిశీలించండి

## - సుప్రీంకోర్టుకు పని మనుషుల సంఘం విజ్ఞప్తి

2లో

# స్వీయప్రకటిత జాతిపితలకు సిగ్గుండాలే!

- నేరాలు చేసి విచారణలు వద్దంటారా?
- మహాత్ముడికీ...మీకు పోలికెక్కడ?
- రావినారాయణరెడ్డి జాతీయ పురస్కార ప్రదానోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్ - సూర్య వాస్తవం

'జాతిపిత'లు అంటూ స్వయంగా ప్రకటించుకొని, అవినీతి, అక్రమాలు, అరాచకాలకు పాల్పడి, మమ్మల్ని ఎవరూ ప్రశ్నించొద్దు అనడం విచిత్రంగా ఉన్నదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మధ్య తెలంగాణ జాతిపిత అని కొందరు వాళ్లకు వాళ్లే రాసుకుంటున్నారనీ, ఉద్యమ కారులం అని వాళ్లే చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని రావి నారాయణ రెడ్డి ఆడిటోరియంలో 'రావి నారాయణరెడ్డి జాతీయ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం' జరిగింది. జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డికి ఈ పురస్కారాన్ని అందచేశారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీపీఐ నాయకులు కే నారాయణ, చాడ వెంకట్‌రెడ్డి, పల్లా వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, ప్రొఫెసర్ కోదండరాం, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ

- మిగతా 2లో..



# జోగి ఇంటికి మరింత భద్రత

- కొనసాగుతోన్న ఉద్రిక్తత
- దాడి కేసులో 11 మంది అరెస్టు, విడుదల, రమేష్ కుటుంబ సభ్యులకు వైసిపి నేతల పరామర్శ

అమరావతి- సూర్య వాస్తవం

ఎన్‌టిఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని మాజీ మంత్రి, వైసిపి నేత జోగి రమేష్ నివాసం వద్ద ఉద్రిక్తత కొనసాగుతూనే ఉంది. సోమవారం కూడా పోలీసు పికెట్ కొనసాగింది. మరింత భద్రత పెంచారు. పలువురు వైసిపి నేతలు జోగి రమేష్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

**జోగి ఇంటిని పరిశీలించిన పోలీసులు**

జోగి రమేష్ ఇంటిపై దాడి ఘటనపై కేసు నమోదు చేసిన ఇబ్రహీంపట్నం పోలీసులు 11 మందిని అరెస్ట్ చేశారు. అనంతరం స్టేషన్ బెయిల్‌పై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో

- మిగతా 2లో..

సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి

# రాష్ట్రంలో హింసను ప్రేరేపించాలని చూస్తోంది..

(మొదటిపేజీ తరువాయి)

చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో అడ్డంగా దొరికిపోయిన వైసీపీని రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారని అన్నారు. ఈ క్రమంలో తాము చేసిన పాపాల నుంచి ప్రజల దృష్టి మళ్లించాలని ఆ పార్టీ నేతలు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్న టీడీపీ అజెండా సహజంగానే వైసీపీ నేతలకు నచ్చదని చంద్రబాబు గుర్తుచేశారు. అందుకే అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని తెలిపారు.

# కాసుల కక్కుర్తితోనే తిరుమలలో అపచారం

(మొదటిపేజీ తరువాయి)

మాట్లాడుతూ.. లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చిందన్నారు. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారుచేసిన నూనెతో లడ్డూ ప్రసాదం తయారుచేశారన్నారు. లడ్డూ విషయంలో వైసిపి నేతలు చేస్తున్న గోబెల్స్ ప్రచారం ఆగాలంటే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. వైసిపి నాయకులంటే తనకు వ్యక్తిగత ద్వేషం, వైరం లేదన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ పదవులకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. పైలెట్ ప్రాజెక్ట్‌గా పిఠాపురంలో ఆ ప్రక్రియ పూర్తయ్యిందన్నారు. ఇదే విధానం అన్ని నియోజకవర్గాల్లో అమలవుతుందని తెలిపారు. అన్ని జిల్లాలోనూ జోన్‌లుగా విభజించుకుని సభ్యత్వ నమోదు డ్రైవ్‌కు ప్రణాళికలు రూపొందించాలన్నారు. మార్చి 14న పార్టీ ఆవిర్భావ దినం ఏర్పాట్లకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 32 మందితో క్రమశిక్షణ కమిటీని నియమిస్తున్నట్లు పేర్కొన్నారు.

**పార్టీ నేతలపై ఆగ్రహం !**

ఈ సమావేశంలో పార్టీ నేతలపై పవన్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. లడ్డూ వ్యవహారంతోపాటు జరుగుతున్న పరిణామాలపై పార్టీ నేతలు ఒక్కరూ స్పందించకపోవడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

### అసలు విషయాలు బయటికొస్తాయని

# నా ప్రసంగాన్ని అడ్డుకున్నారు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. లోక్‌సభ వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఆర్మీ చీఫ్ పుస్తకం బయటకు వస్తే మన సైన్యాన్ని ప్రభుత్వ నేతలు ఎలా నిరాశపరుస్తున్నరనేది ప్రజలు తెలుసుకుంటారని చెప్పారు. మాజీ ఆర్మీ చీఫ్ తన దృష్టికోణాన్ని ఎందుకు చెప్పకూడదు? ఆయన ఏమి చెప్పి ఉంటారని ప్రభుత్వం భయపడుతోంది? అని రాహుల్ ప్రశ్నించారు. 'ప్రధాన మంత్రి గురించి, రాజ్‌నాథ్ సింగ్ గురించి పుస్తకంలో స్పష్టంగా రాశారని నేను చెప్పదలచుకున్నాను. ఒక ఆర్టికల్‌లో కూడా ఈ విషయం వచ్చింది. నేను ఆ ఆర్టికల్‌ను ప్రస్తావించాను. దాంతో నన్ను మాట్లాడకుండా అడ్డుకున్నారు. అసలు విషయాలు బయటకు వస్తాయనే భయమే అందుకు కారణం. మాజీ ఆర్మీ చీఫ్ తన పుస్తకంలో ఏమి రాశారో, ఆయనకు రాజ్‌నాథ్ సింగ్, ప్రధాని మోదీ ఏ ఆదేశాలు ఇచ్చారో, వారి మధ్య జరిగిన సంభాషణలు ఏమిటో సభలో చెప్పాలనుకున్నాను. కానీ రెండు,మూడు లైన్లు మాట్లాడగానే నన్ను ప్రసంగించకుండా అడ్డుకున్నారు' అని రాహుల్ తెలిపారు.

# కనీస వేతనాల పిటిషన్‌ను పునఃపరిశీలించండి

### - సుప్రీంకోర్టుకు పని మనుషుల సంఘం విజ్ఞప్తి

**బెంగళూరు- సూర్య వాస్తవం** ఇంటి పని మనుషులకు కనీస వేతనాలు, సంక్షేమ చర్యలు అమలు చేయాలని కోరుతూ తాము దాఖలు చేసిన పిటిషన్‌ను పున్ణపరిశీలించాలని, కేసును తిరిగి ప్రారంభించాలని ఆ కార్మికుల హక్కుల సంఘం (డిబ్ల్యూఆర్‌యు) సోమవారం విజ్ఞప్తి చేసింది. బెంగళూరులో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిబ్ల్యూఆర్‌యు నాయకులు మాట్లాడారు. ఈ పిటిషన్‌పై సమగ్ర విచారణకు పిలుపునిచ్చారు. అలాగే, ఈ సందర్భంగా సంఘం తరుపున బహిరంగ లేఖను విడుదల చేశారు. ఇంటి పనిమనుషులు దాఖలు చేసిన సమిష్టి పిటిషన్‌ను కొట్టివేయడం, ఆ కార్మికులకు అమలు చేయగల కార్మిక రక్షణల నుంచి వారి మినహాయించడం ద్వారా కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న పోరాటాన్ని సుప్రీంకోర్టు పక్కన పెట్టినట్లయిందని ఈ లేఖలో సంఘం పేర్కొంది. కార్మికుల వాదనలను రాజ్యాంగ దృక్పథం ద్వారా పరిశీలించకపోవడం, కార్మికుల హక్కుల కంటే యజమానుల సౌలభ్యాన్ని పరిగణనలోకి తీసుకోవడం వంటి చర్యలతో మేం తీవ్రంగా బాధపడుతున్నామని లేఖలో యూనియన్ పేర్కొంది. అనేక ఏళ్లుగా వివిధ సమస్యలను ఎదుర్కొంటున్న లక్షలాది మంది కార్మికులు తరపున ఈ పిటిషన్ దాఖలయిందని తెలిపింది. అనేక ఏళ్లుగా పనిమనుషుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని, వారికి న్యాయం జరిగే వరకూ సంఘాలు వ్యవస్థీకృతం అవుతూ.. ప్రతిఘటిస్తూ.. పోరాటం కొనసాగుతూనే ఉంటుందని యూనియన్ తెలిపింది. ఇంటి పని మనుషులకు కనీస వేతనాలు, సంక్షేమ చర్యలు అమలు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను జనవరి 29న భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది.

# ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో మోడీ పేరుపై చర్చించాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

తీర్మానానికి కాంగ్రెస్ ఎంపీ మాణిక్యం ఠాగూర్ నోటీసు ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరికా ఘోష్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వాన్ని వాస్తవాలను అంగీకరించని ప్రభుత్వంగా వ్యాఖ్యానిస్తూ, రాష్ట్రపతి ప్రసంగానికి డి గ్రేడ్ ఇచ్చారు. విద్వేష ప్రసంగాలు పెరుగుతున్నాయని, మైనారిటీల భద్రత ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. తొలుత నామినేటెడ్ ఎంపీ సి.సదానందన్ మాస్టర్ రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రతిపాదించారు. మరోవైపు దేశ సరిహద్దుల్లో చైనా దురాక్రమణకు పాల్పడిందంటూ ఆర్మీ మాజీ చీఫ్ ఎం.ఎం.నరవణెకి చెందిన ఒక పుస్తకం నుంచి కొన్ని అంశాలను ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు.. దీనిపై బీజేపీ ఎంపీలు అభ్యంతరం వ్యకం చేశారు. రాహుల్ పేర్కొంటున్న పుస్తకం ఇంకా ప్రచురితం కాలేదని, దానిపై ఎలా మాట్లాతారని ప్రశ్నించారు. దీనిపై సభలో గందరగోళం నెలకొంది. ఇరు పక్షాల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం రాహుల్ స్పందిస్తూ జాతీయ భద్రతకు సంబధించిన అంశాలపై చర్చించడానికి ప్రభుత్వం ఇబ్బంది పడుతోందని రాహుల్ విమర్శించారు. ఇదే అంశాలపై సభలో పదే పదే అంతరాయాలు కలగడంతో రెండుసార్లు వాయిదా పడిన లోక్‌సభ చివరగా మంగళవారానికి వాయిదా పడింది.

**ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు సర్ : శివదాసన్**

పార్లమెంట్‌లో జీరో అవర్‌లో సీపీఐ(ఎం) ఎంపీ డాక్టర్ వి.శివదాసన్ మాట్లాడుతూ, సర్‌ను తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇంటర్‌నెట్ సేవలు అందించడంలో గల అంతరాలు, డిజిటల్ విభజన గురించి మాట్లాడుతూ ఆయన, దేశంలో ప్రమాదకరమైన 'పత్రాల విభజన' ఆవిర్భవించడం కనిపిస్తోందని అన్నారు. గుర్తింపు పత్రాలు వున్నవారు లేనివారు అంటూ సమాజం రెండుగా విభజించబడుతోందని అన్నారు. ప్రస్తుతమున్న డిజిటల్ విభజన మరింత ముదిరి ఓటర్ల జాబితా నుంచి అట్టడుగు వర్గాల తొలగింపును ఉధృతం చేస్తోందని విమర్శించారు. ఇది ప్రజాస్వామ్య హక్కులకు తీవ్రమైన ముప్పుగా పరిణమిస్తుందని హెచ్చరించారు. పౌరసత్వానికి, ఓటింగ్ హక్కులకు ఇప్పుడు పత్రాలు తప్పనిసరవుతున్నాయన్నారు. ఈ పత్రాలు సరిగా లేవనే కారణంతోనే లక్షలాదిమందిని ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారు. డిజిటల్ డివైడ్ అనేది డాక్యుమెంట్ డివైట్‌గా మారిందని వ్యాఖ్యానించారు. ఇలా ప్రజల కనీస మౌలిక హక్కులు కూడా నిరాకరించబడుతున్నాయన్నారు. ఇదంతా ప్రజాస్వామ్యాన్ని ప్రత్యక్షంగా సవాలు చేయడమేనన్నారు.

# స్వీయప్రకటిత జాతిపితలకు సిగ్గుండాలే!

(మొదటిపేజీ తరువాయి)

పోలీసులు చిన్న నోటీసులు ఇస్తే 'జాతిపిత'కు నోటీసులు ఇస్తారా అని ప్రశ్నిస్తున్నారనీ, అధికారంలో ఉన్నన్నాళ్లు దోచుకొని, దాచుకుంటే విచారణలు చేయకుండా ఎలా ఉంటారని ప్రశ్నించారు. ఆనాడు జాతిపిత మహాత్మా గాంధీ పదవులను త్యాగం చేసి, దుర్మార్గుల తూటాలకు ప్రాణాలు వదిలారనీ, ఇప్పుడు జాతిపిత అని చెప్పుకుంటున్న వాళ్లు అసలు ఏం చేశారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులను ఏకం చేసి ఉద్యమాన్ని నడిపించిన ప్రొఫెసర్ కోదండరాం ఉద్యమకారుడు కాదా? ఆనాడు ఆయన ఇంటి తలుపులు బద్దలు కొట్టి అరెస్టు చేసింది మీ పాలనలో కాదా.. అప్పుడు ఉద్యమకారులు గుర్తుకురాలేదా? అని నిలదీశారు. "మిమ్మల్ని పోలీసులు అలా తలుపులు బద్దలు కొట్టి తీసుకురాలేదు కదా..నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారు." అని చెప్పారు. రావి నారాయణరెడ్డి లాంటి వారు తెలంగాణ కోసం సర్వం కోల్పోయారు. పదవులు, వేలకోట్ల ఆస్తులు సంపాదించుకున్న మీరు ఉద్యమకారులు ఎలా అవుతారని ప్రశ్నించారు. "ప్రజలు మిమ్మల్ని తిరస్కరించినప్పుడన్నా అర్థం చేసుకోవాలి.

హుందాగా తప్పుకుంటే కొంతైనా మీ గౌరవం నిలబడేది. ప్రజలే తప్పు చేశారని చెప్పడం.. ఇదెక్కడి ప్రజాస్వామ్యం, ఇదెక్కడి ఉద్యమకారుడి లక్షణం, ఇదెక్కడి జాతిపిత లక్షణం" అని ఎద్దేవా చేశారు. అక్రమమార్గం ఎంచుకున్న వారు ప్రజాస్వామ్యంలో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అంబేద్కర్ చెప్పారనీ, శిబూసోరెన్ లాంటి వాళ్లు విచారణలు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ఎవరూ దైవాంశసంభూతులు కాదన్నారు. మధ్య యుగాల చక్రవర్తులు తమ బాధను రాజ్యం బాధగా ప్రచారం చేసేవారనీ, ఇప్పుడా చక్రవర్తులకు కాలం చెల్లిందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో తప్పు చేసినవారు విచారణ ఎదుర్కోవాల్సిందేనని స్పష్టంచేశారు. కమ్యూనిస్టులు నినాదాలు ఇచ్చి, పోరాటాలు చేశారనీ, వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్ధత కల్పించిందని గుర్తుచేశారు. దున్నే వాడికే భూమి అని పోరాడితే కాంగ్రెస్ పేదలకు భూములు పంచిందన్నారు. దేశంలో నాణేనికి ఒకవైపు కాంగ్రెస్, మరోవైపు కమ్యూనిస్టులు ఉండాలని చెప్పారు.

**'సర్' ఓటుహక్కును కాలరాసేందుకే...**

ప్రధాని మోడీ ఒకే దేశం, ఒకేపార్టీ అనేదాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. దానికోసమే రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కును కాల రాసేందుకు 'సర్'ను తెచ్చారని చెప్పారు. ఓటు హక్కును కాలరాయాలన్న కుట్రపై కమ్యూనిస్టులు గ్రామాల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. రాజ్యాంగంపై దాడి జరుగుతున్నదనీ, దానిపై ప్రజల్లో చైతన్యం కలిగించాలని చెప్పారు.

**ఆనాటి త్యాగాల్ని చరిత్ర విస్మరించదు**

పాతతరం నాయకులు ప్రజల కోసంచేసిన త్యాగాలను చరిత్ర ఏనాటికీ విస్మరించదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రావి నారాయణరెడ్డి అరాచక శక్తులకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టినా, పేద ప్రజల కోసం తన 500 ఎకరాల భూమిని దానం చేసిన గొప్ప వ్యక్తి అని కీర్తించారు. రాచరిక పాలన, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడారని తెలిపారు. బండి యాదగిరి లాంటి నిరక్షరాస్యులను ప్రభావితం చేశారనీ, దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కంటే ఎక్కువ మెజారిటీతో పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికయ్యారని చెప్పారు. ప్రజా తీర్పును ప్రతిబింబించేలా ఆనాడు మొట్టమొదటి పార్లమెంట్ భవనాన్ని రావి నారాయణరెడ్డితో నెహ్రూ ప్రారంభింపజేశారని గుర్తుచేశారు. 60 ఏండ్ల వయసులో ప్రజలకు స్ఫూర్తినిస్తూ పార్టీ, రాజకీయ పదవుల నుంచి తప్పుకున్న గొప్ప నేత అని శ్లాఘించారు. ఈ కాలంలో ప్రజలు ఓడించినా కొందరు పదవులు వదులుకోవడానికి సిద్ధంగా లేరని చెప్పారు. తొలి తరంలో బూర్గుల రామకృష్ణారావు, రావి నారాయణరెడ్డి స్ఫూర్తినిస్తే, మలితరంలో ఎస్ జైపాల్‌రెడ్డి, జస్టిస్ బీ సుదర్శన్‌రెడ్డి లాంటి వారు తెలంగాణ సమాజానికి ఒక స్ఫూర్తిని ఇస్తున్నారని అన్నారు. 2019లో ఎస్ జైపాల్‌రెడ్డిని పార్లమెంటుకు పోటీచేయాలని తానే స్వయంగా కోరాననీ, కానీ తరం మారింది.. ప్రత్యక్ష రాజకీయాలకు తాను దూరంగా ఉంటూ, మీలాంటి యువతరం రాజకీయాల్లో ఉండాలని ఆయన ప్రోత్సహించారని గుర్తుచేసుకున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నిబద్ధత ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాను భయపెట్టిందన్నారు. ప్రజలకు ప్రజాస్వామ్య స్ఫూర్తిని అందించడం కోసం, ఒకే పార్టీ, ఒకే వ్యక్తి పాలనకు వ్యతిరేకంగా ఆనాడు సుదర్శన్‌రెడ్డి ఎన్నికల బరిలోకి దిగారని చెప్పారు. అలాంటి వ్యక్తికి రావి నారాయణరెడ్డి పురస్కారం అందించడం సముచితమని ప్రసంసించారు.

# జోగి ఇంటికి మరింత భద్రత

ఫతావుల్లా, మాధవ్, ఆశ తదితరులున్నారు. వీరంతా విజయవాడ నుండి దాడికి వెళ్లినట్లు చెబుతున్నారు. నిందితులను గుర్తించేందుకు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుండి జోగి ఇంటి వరకు సిసి కెమెరాలు పోలీసులు పరిశీలిస్తున్నారు. ఫోరెన్సిక్ బృందాలు ఆయన నివాసంలో ఆధారాలు సేకరిస్తున్నాయి. కుటుంబ సభ్యుల స్టేట్‌మెంట్ రికార్డు చేశాయి. జోగి ఇంటిపై పెట్రోల్ బాటిళ్లు, రాళ్లు, కర్రలతో ఆదివారం దాడులు జరిగిన విషయం తెలిసిందే.

**జోగిపై కేసు**

సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను అసభ్య పదజాలంతో దూషించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని జోగి రమేష్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించారనే పేరుతో కొందరు వైసిపి నేతలపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

**పథకం ప్రకారమే దాడి : పరామర్శలో సజ్జల**

వైసిపి రాష్ట్ర కో-ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు పలువురు వైసిపి నేతలు సోమవారం జోగి రమేష్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. పథకం ప్రకారం అంబటి రాంబాబు, జోగి రమేష్ కుటుంబ సభ్యులపై దాడులు జరిగాయన్నారు. జోగి కుటుంబానికి ఏదైనా జరిగితే ఎవరు బాధ్యులని ప్రశ్నించారు. అంబటి, జోగి ఇళ్లపై దాడులు చేసిన వారిపై కేసులు పెట్టలేదని, దాడులపై పోలీసులు విచారణ చేపట్టలేదని, వారి అరాచకాల్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తామని అన్నారు.

**నన్ను చంపాలనే ప్లాన్ : జోగి రమేష్**

మంత్రి లోకేష్ ఆదేశాలతోనే తన ఇంటిపై టిడిపి కార్యకర్తలు దాడి చేశారని జోగి రమేష్ ఆరోపించారు. తనపై ఎటువంటి దాడి జరిగినా లోకేష్‌దే బాధ్యతన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ దాడి ప్రజాస్వామ్యంపై దాడే అని, తనను మట్టుబెట్టాలనే ఆలోచనే లేకపోతే దాడి ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. పోలీసు అధికారులు, టిడిపి నేతల ప్రేరేపిత కుట్రతోనే తమ ఇంటిపై దాడి జరిగిందని ఆరోపించారు.

**జోగి రమేష్ ఇంటి వద్ద భద్రత కల్పించండి : హైకోర్టు**

జోగి రమేష్ ఇంటి వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్‌కు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యడవల్లి లక్ష్మణరావు సోమవారం ఆదేశించారు. షాడో ముఖ్యమంత్రిగా మంత్రి నారా లోకేష్ వ్యవహరిస్తున్నారని విమర్శిస్తే జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు వేసి దగ్ధం చేసిన నేపథ్యంలో ఆయన కొడుకు జోగి రోహిత్ అత్యవసర లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఇంటికి నిప్పు పెట్టిన వారిపై కేసు పెట్టకుండా పోలీసులు పక్షపాతంతో ఉన్నారని, మళ్లీ దాడులు జరిగే అవకాశం ఉన్నందున తమ ఇంటి వద్ద తగిన భద్రత కల్పించేలా ఆదేశాలివ్వాలన్న పిటిషనర్ తరపున న్యాయవాదులు వేలూరి మహేశ్వర్‌రెడ్డి, సానేపల్లి రామలక్ష్మణరెడ్డి కోరారు. వైసిపి నేతల ఇళ్లను లక్ష్యంగా చేసుకుని ఏకపక్ష దాడులు జరుగుతున్నాయని చెప్పారు. అధికార పార్టీ నేతలు, కార్యకర్తలు కలిసి జోగి రమేష్ ఇంటిపై పెట్రోల్ బాంబులు వేసి తగులబెట్టారని చెప్పారు. దీనిపై ప్రభుత్వ న్యాయవాది అడుసుమిల్లి జయంతి ప్రతివాదన చేస్తూ.. సిఎం, మంత్రి లోకేష్‌పై అనుచిత వ్యాఖ్యల తర్వాత ఒక్కసారిగా జరిగిన ఘటన అన్నారు. పిటిషనర్ సమర్పించిన ఫొటోలను పరిశీలించిన హైకోర్టు.. కాలిపోతున్న ఇంటిలో ఉన్న వ్యక్తులు ఎవరని ప్రశ్నించింది. పార్టీ కార్యకర్తలు, ఇంట్లో పనిచేసే వాళ్లని జయంతి జవాబు చెప్పారు. దీనిపై పిటిషనర్ న్యాయవాది కృలించుకుని వారంతా కూడా జోగి రమేష్ కుటుంబ సభ్యులని తెలిపారు. ఘటన జరిగినప్పుడు ఇంట్లో జోగి రమేష్ లేరని, 85 ఏళ్ల వృద్ధులైన రమేష్ తల్లిదండ్రులు, ఇతరులు ఇంట్లోనే ఉన్నారని చెప్పారు. మనుషులు ఉండగానే ఇంటికి నిప్పు పెట్టిన ఘటనపై కూడా పోలీసుల స్పందన లేదన్నారు. వాదనల తర్వాత హైకోర్టు, రమేష్ ఇంటి వద్ద ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది.

# సంపాదకీయం



## విమాన ప్రమాదాలకు అంతం ఎప్పుడు

ఆది అంతమూ లేని ఆకాశాన్ని.. అసలైన స్వేచ్ఛకు ప్రతీకగా మనం భావిస్తూ ఉంటాం. అయితే.. సమున్నతంగా, అనంతంగా వ్యాపించిన ఆ నీలి ఆకాశమే.. జాతిని ముందుకు నడపాల్సిన విలువైన వ్యక్తులను నిర్దాక్షిణ్యంగా చిదిమేసినప్పుడు కలిగే దుఃఖం మాటల్లో చెప్పలేనిది. తనను నమ్ముకున్న అనుచరులు పోటీ చేస్తున్న చోట ప్రచారానికో, దగాపడిన ప్రజలకు ధైర్యం చెబుదామనో, దేశప్రగతిని పట్టాలెక్కించే మరో కార్యక్రమం కోసమో.. విమానంలోనో, హెలీకాప్టర్‌లోనో బయలుదేరిన నేతలు ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయినప్పుడు.. అది చెప్పలేని విషాదంగా పరిణమిస్తుంది. దేశ గమనాన్ని మార్చి, కోట్లాది జాతిజనుల కలలకు ప్రతీకలుగా నిలిచిన ఆ వ్యక్తులు ఈ ప్రపంచం నుంచి మాయమైన తీరు.. ఒక తరానికి పీడకలగానే నిలిచిపోతుంది. భారతప్రజాస్వామ్య చరిత్రలో అలాంటి అత్యంత విషాదకరమైన పీడకలలు ఎన్నో ఉన్నాయి. అశేష ప్రజానీకానికి ఆరాధ్య దైవాలుగా నిలిచిన ఆ నేతల చివరి ప్రయాణాలను తలచుకుంటే.. నేటికీ గుండె బరువెక్కక మానదు. ఈ జాబితాలో ప్రజల మనసులు గెలిచిన నాయకుల నుంచి అన్ని రంగాల ప్రముఖులూ ఉన్నారు. విమాన ప్రమాదాలు అనగానే తెలుగువారికి ముందుగా కొన్ని పేర్లు గుర్తుకు వస్తాయి. వారిలో యలవర్తి నాయుడమ్మ ఒకరు. చిన్న రైతు కుటుంబంలో పుట్టిన నాయుడమ్మ అంతర్జాతీయ స్థాయి రసాయన శాస్త్రవేత్తగా ఎదిగారు.అప్పట్లో ప్రధాన మంత్రిగా ఉన్న ఇందిరాగాంధీకి సలహాదారుగా పనిచేసిన ఆయన, ఐక్యరాజ్య సమితితోపాటు పలు అంతర్జాతీయ సంస్థలకు, విదేశీ సంస్థలకు కూడా సలహాదారుగా పనిచేశారు. కెనడాలోని ఐడిఆర్‌సి సమావేశానికి హాజరై 1985 జూన్ 23న తిరిగి వస్తున్న క్రమంలో ఆ ఎయిర్ ఇండియా పేలిపోవటంతో కన్నుమూశారు. ఈ వార్త వినగానే.. ఆయన భార్య డాక్టర్ పవన ఆత్మహత్య చేసుకుని మరణించటం మరో విషాదం. ఇలాంటి విషాద వార్తలు వినగానే తెలుగువారికి ఎపి మాజీ సిఎం రాజశేఖరరెడ్డి, నాటి లోక్‌సభ స్పీకర్ జిఎంసి బాలయోగి, సినీ నటి సౌందర్య మరణాలు గుర్తుకు రాకుండా ఉండవు. లోక్‌సభ మాజీ స్పీకర్, టిడిపి నేత జిఎంసి బాలయోగి 2002 మార్చి 3న హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. భీమవరం నుంచి బయలుదేరిన ఆయన ప్రయాణిస్తున్న ప్రైవేట్ హెలికాప్టర్, కృష్ణా జిల్లా కైకలూరు సమీపంలోని ఓ చెరువులో కూలిపోయింది. సరిగ్గా రెండేళ్ల తర్వాత తెలుగువారికి ఎంతో సుపరిచితురాలైన ప్రముఖ సినీ నటి సౌందర్య 2004 ఏప్రిల్ 17న జరిగిన విమాన ప్రమాదంలో మృతి చెందారు. ఇక.. తెలుగు రాష్ట్రాల ప్రజల జనహృదయ నేతగా పేరు తెచ్చుకున్న నేత దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 14 వ సిఎంగా పనిచేసిన వైఎస్ఆర్.. 2009, సెప్టెంబర్ 2న నల్లమల అడవుల్లో హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. ఆయన మరణం తెలుగు రాష్ట్రాల ప్రజలను తీవ్రంగా కలచివేసింది. విమాన ప్రమాదంలో దేశం కోల్పోయిన మరో మేధావి హోమీ జహంగీర్ బాబా. 1966 జనవరి 24న జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదంలో ఈ ప్రపంచ ప్రఖ్యాత అణుశాస్త్రవేత్త అకాల మరణం చెందారు. 1980 జూన్ 23న మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ కుమారుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదంలో మృతి చెందారు. ఢిల్లీ ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన విమానాన్ని నడుపుతూ, ప్రమాదకర విన్యాసాలు చేయడానికి ప్రయత్నించగా, విమానం కూలిపోయింది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ కేంద్రమంత్రి మాధవరావు సింధియా 2001 సెప్టెంబర్ 30న విమాన ప్రమాదంలో మృతి చెందారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా, ఆయన ప్రయాణిస్తున్న విమానం ఉత్తరప్రదేశ్ మైన్‌పురి సమీపంలో కూలిపోయింది. అలాగే, ప్రముఖ పారిశ్రామికవేత్త, హర్యానా మంత్రి ఓంప్రకాశ్ జిందాల్ 2005 మార్చి 31న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. 2011 ఏప్రిల్ 30న తవాంగ్, ఇటానగర్ మధ్య జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అప్పటి అరుణాచల్‌ప్రదేశ్ సిఎం దోర్జి ఖండు దుర్మరణం చెందారు.భారతదేశ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ బిపిన్ రావత్ 2021 డిసెంబర్ 8న జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు. ఈ ప్రమాదంలో బిపిన్ రావత్ భార్యతోపాటు మరో 11మంది మరణించారు. నిరుడు జూన్ నెలలో దేశవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ మరణించారు. ఇలా వరుసగా జరుగుతున్న విమాన, హెలికాప్టర్ ప్రమాదాలు చరిత్రలో చెరగని విషాద ఘట్టాలుగా నిలిచిపోయాయి. తాజాగా, బుధవారం ఉదయం మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఆయన ప్రయాణిస్తున్న విమానం బారామతిలో ల్యాండింగ్ అవుతుండగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు మృతి చెందారు. ఈ వార్త విని యావత్ దేశంగ్ర్భ్రాంతికి గురైంది. ముంబై నుంచి తన సొంత నియోజకవర్గం బారామతిలో జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. విమానం బయల్దేరినప్పటి నుంచి రెండుసార్లు సిగ్నల్స్ కట్ అయినట్లు ఫ్లైట్ ట్రాకింగ్ డేటాలో తేలింది. ఉదయం 8:10 గంటలకు ముంబై ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరిన విమానం, ప్రారంభంలో 6 కిలోమీటర్ల ఎత్తులో ప్రయాణించింది. 8:34 నిమిషాలకు మొదటిసారి సిగ్నల్స్ ఆగిపోయి, కొద్దిసేపటి తర్వాత మళ్లీ కనెక్ట్ అయ్యాయి. అయితే, 8:43 నిమిషాలకు బారామతి ఎయిర్‌పోర్ట్‌కు కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నప్పుడు సిగ్నల్స్ పూర్తిగా నిలిచిపోయాయి. ప్రమాదానికి కొన్ని నిమిషాల ముందు విమానం వేగం గంటకు 237 కిలోమీటర్లకు పడిపోయి, ఆకస్మికంగా సంబంధాలు తెగిపోవడంతో కూలిపోయినట్లు దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. విమాన ప్రమాదాలకు చాలా సార్లు పైలట్ తప్పిదం, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌లో నిర్లక్ష్యం కారణంగా కూలిపోయిన ఘటనలు గతంలో ఏచూశాం. అంతేకాకుండా చాలాసార్లు విమానాలు నడిపే పైలట్లకు అనుభవం లేకపోవడం వల్ల.. వారు తీసుకునే తప్పుడు నిర్ణయాలతోనూ విమానాలు కూలిపోయే అవకాశాలుంటాయి. ఇక సాంకేతిక సిబ్బంది చేసిన తప్పుల కారణంగా సైతం విమానాలు కూలిపోతుంటాయి. పైలట్ -కంట్రోల్ రూమ్ మధ్య కమ్యూనికేషన్ కోల్పోవడం కూడా విమాన ప్రమాదానికి దారితీస్తుంది. వాతావరణం కూడా విమాన ప్రమాదాలకు కారణం అవుతుంది. బలమైన తుఫానులు, మెరుపులు, భారీ వర్షం, వాతావరణంలో అల్లకల్లోలం కారణంగా, విమానం నియంత్రణ కోల్పోయి ప్రమాదం బారినపడే అవకాశాలుంటాయని నిపుణులు అంటున్నారు.

# క్లీన్ చిట్టా... పాప పరిహారం

**తిరుమల - సూర్య వాస్తవం**



తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మళ్లీ చిచ్చు రేపింది. సీబీఐ పర్యవేక్షణలోని సిట్ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను ఇరు పక్షాలు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటంతో, అసలు నిజం ఏంటనేది ఇప్పుడు సామాన్య భక్తులలో సరికొత్త చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా వైసీపీ చేస్తున్న క్లీన్ చిట్ ప్రచారానికి, సిట్ ఛార్జిషీట్‌లో ఉన్న కెమికల్ నెయ్యి వాస్తవాలకు మధ్య రాజకీయ ప్రచారం తెరలా మారిపోతోంది. సిట్ నివేదికలో నెయ్యిలో జంతువుల కొవ్వు లేదా చేప నూనె ఆనవాళ్లు ఉన్నట్లు నిర్ధారణ కాలేదని వైసీపీ గట్టిగా ప్రచారం చేస్తోంది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసమే ఈ అపవాదు వేసిందని, ఇప్పుడు సిట్ నివేదికతో తాము సుద్ధపూసలమని నిరూపితమైందని ఆ పార్టీ నేతలు వాదిస్తున్నారు. ప్రజల మనోభావాలతో ఆడుకున్నందుకు కూటమి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కేవలం జంతు కొవ్వు అంశాన్ని మాత్రమే హైలైట్ చేస్తూ, ఇతర అంశాలను పక్కదారి పట్టించే వ్యూహాన్ని వైసీపీ అనుసరిస్తోంది.అయితే, సిట్ ఛార్జిషీట్ లోని లోతైన అంశాలను గమనిస్తే భయంకరమైన వాస్తవాలు బయటపడుతున్నాయి.

సిట్ నివేదిక ప్రకారం.. సరఫరా అయిన నెయ్యిలో జంతు కొవ్వు లేకపోవచ్చు కానీ, అది అసలు నెయ్యే కాదు. అది కేవలం ప్రమాదకరమైన కెమికల్స్ , వెజిటబుల్ ఆయిల్స్ తో తయారైన మిశ్రమమని సిట్ తేల్చింది. అంటే, ఐదేళ్ల పాటు లక్షల లీటర్ల కెమికల్ నెయ్యి ని భక్తులకు ప్రసాదం రూపంలో పంచారనేది సిట్ ప్రధాన అభియోగం. జంతు కొవ్వు లేదని సంబరపడుతున్న వైసీపీ, ఈ కెమికల్ కల్తీ పై ఎందుకు మాట్లాడటం లేదని టీడీపీ ప్రశఅనిస్తోంది. వైసీపీ ఇంతలా ఎదురుదాడి చేస్తున్నా, కూటమి ప్రభుత్వం నుండి ఇంకా గట్టి కౌంటర్ మొదలవ్వలేదు. దీనికి ప్రధాన కారణం, సిట్ నివేదికపై కోర్టుల స్పందన కోసం ప్రభుత్వం వేచి చూస్తుండటమే కావచ్చు. సీబీఐ నేతృత్వంలోని సిట్ ఇచ్చిన ఈ ఛార్జిషీట్ కోర్టులో విచారణకు వచ్చినప్పుడు, వైసీపీ చేసిన తప్పులు నిబంధనల ఉల్లంఘన, అనర్హులైన వారికి టెండర్లు ఎలా నిరూపితమవుతాయనే దానిపై ప్రభుత్వం దృష్టి సారించింది. రాజకీయం కంటే న్యాయపరంగా వైసీపీని ఇరికించాలని కూటమి భావిస్తున్నట్లు కనిపిస్తోంది. త్వరలోనే ఈ సీబీఐ-సిట్ రిపోర్టుపై న్యాయస్థానాలు స్పందించనున్నాయి. కల్తీ నెయ్యి సరఫరా చేసిన బోలే బాబా డైరీ ,ఇతర సంస్థల వెనుక ఉన్న పెద్ద తలకాయల పాత్రపై కోర్టు ప్రశ్నలు కురిపించే అవకాశం ఉంది. జంతు కొవ్వు లేదన్న ఒక్క పాయింట్ మీద వైసీపీ గెలిచినట్లు కనిపిస్తున్నా, విషపూరితమైన కెమికల్ నెయ్యి సరఫరా జరిగిందని కోర్టు గనుక సీరియస్ అయితే, ఆ పార్టీకి అది కోలుకోలేని దెబ్బ అవుతుంది. సామాన్య భక్తుడికి కావలసింది జంతు కొవ్వు ఉందా లేక కెమికల్స్ ఉన్నాయా అన్నది కాదు.. తమ ఆరాధ్య దైవం ప్రసాదంలో కల్తీ జరిగిందా లేదా అన్నదే ముఖ్యం. సిట్ నివేదిక కల్తీ జరిగిందని స్పష్టంగా చెబుతోంది. ఒకవేళ కేవలం కెమికల్స్ మాత్రమే ఉన్నా, అది కూడా అపచారమే అన్నది భక్తుల విశ్వాసం. కాబట్టి వైసీపీ చేస్తున్న క్లీన్ చిట్ ప్రచారం కేవలం రాజకీయ రంగు పూయడమేనని, కోర్టుల తీర్పు తర్వాత అసలు దోషులు ఎవరో బహిర్గతమవుతాయని టీడీపీ నేతలు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

### సిట్ రాడార్‌లో ముగ్గురు

కల్తీ నెయ్యి కేసులో కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన అనంతరం ప్రభుత్వానికి సిట్ 14 పేజీల లేఖ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఈ లేఖలోని చివరి పేరాలో ఉన్న అంశాలు కీలకంగా మారాయి. తిరుమలలో నెయ్యి సరఫరాకు సంబంధించిన అప్పట్లో కీలక బాధ్యతల్లో ఉన్న ముగ్గురు ఉన్నతాధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిట్ స్పష్టంగా చెప్పినట్టు తెలుస్తోంది. ఇందులో అప్పటి , నేటి ఈవో అనిల్ సింఘాల్, అప్పటి అదనపు ఈవో ధర్మారెడ్డి, ఫైనాన్సియల్ అడ్వైజర్ అండ్ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ బాలాజిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని చెప్పింది. ఈ సిఫార్సుల మేరకు ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులు కొన్ని గంటల్లోనే వచ్చే అవకాశం ఉంది. సిట్ తన నివేదికలో అధికారుల తీరుపై తీవ్రమైన విమర్శలు గుప్పించిందని అంటున్నారు. శ్రీవారి ప్రసాదానికి వాడే నెయ్యి సరఫరాలో ఉండాల్సిన కఠినమైన నాణ్యతా ప్రమాణాలను బలహీన పరిచేలా ఈ అధికారులు వ్యవహరించారని సిట్ గుర్తించిందట. ముఖ్యంగా నెయ్యి సేకరణకు సంబంధించిన నిబంధనల తయారీలో కనీసం మనసు పెట్టలేదని ఆరోపించిందని సమాచారం. అత్యంత నిర్లక్ష్యంగా పని చేశారని నివేదికలో పేర్కొందని తెలుస్తోంది. ఈ పద్ధతుల వల్ల నెయ్యి నాణ్యతలో పెద్ద ఎత్తున రాజీ జరిగిందనే ఆరోపణ చేరిందంటు న్నారు. ఒకప్పుడు తిరుమల నెయ్యి టెండర్లు అంటే అత్యంత కఠినమైన నిబంధనలకు మారుపేరుగా ఉండేదని, కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిబంధనల స్వరూపం మారిపోయిందని నివేదికలో వెల్లడించినట్టు సమాచారం.

యథేచ్ఛగా నిబంధనలు సడలించడంతో కల్తీకి ఆస్కారం ఏర్పడిందని అంటున్నారు. టెండర్లలో పాల్గొనే డెయిరీలు స్వయంగా పాలు సేకరించాల్సిన అవసరం లేదని రూల్ తీసుకొచ్చారు. వెన్న సేకరణ, నెయ్యి ఉత్పత్తి సామర్థ్యంతో సంబంధం లేకుండా టెండర్లు అనుతిచ్చారు. కనీసం మూడేళ్ల పాటు కార్యకలాపాలు నిర్వహించాలనే రూల్ పక్కన పెట్టారు. టెండర్ దక్కించుకోవడానికి ఉండాల్సిన కనీస టర్నోవర్ మొత్తాన్ని 250 కోట్ల నుంచి 150 కోట్లకు తగ్గించేశారు. ఇలాంటి సడలింపుల ద్వారానే నెయ్యి కల్తీకి ఆస్కారం ఏర్పడిందని సిట్ వెల్లడించినట్టు వార్తలు వస్తున్నాయి. ఓవైపు దీనిపై రాజకీయ దుమారం రేగుతున్న టైంలోనే సిట్ సిఫార్సుల మేరకు చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సిట్ నివేదిక అందుకున్న సుప్రీంకోర్టు ఇంకా ఎలాంటి ఆదేశాలు ఇస్తుందో అన్న సస్పెన్స్ కూడా కొనసాగుతోంది.

# అరవ శ్రీధర్‌కు నిద్ర లేని రాత్రులు..

**కడప - సూర్య వాస్తవం**



జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ విషయంలో బాధితులు ఎంత వరకైనా వెళ్లేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోంది. రోజుకొక వీడియోతో ఆయనకు నిద్ర లేకుండా చేస్తోంది. ఓవైపు అధికారికంగా విచారణ సాగుతున్న టైంలోనే ఇలా ఒక్కో వీడియోతో సంచలనం రేపుతోంది. ఆమె డీఫ్‌ఫేక్ వీడియోలతో అసత్య ఆరోపణలు చేస్తుందని ఎమ్మెల్యే వర్గం కవర్ చేస్తుంటే ఆమె మాత్రం తన వద్ద చాలా ఆధారాలు ఉన్నాయని చెబుతోంది. అందుకు తగ్గట్టుగానే వీడియోలు రిలీజ్ చేస్తోంది. తాజాగా అసెంబ్లీ నుంచి బాధితురాలికి వీడియో కాల్ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీడియో వదిలారు బాధితురాలు. తాజాగా బయటపడిన వీడియో వివరాల ప్రకారం అసెంబ్లీ సమావేశాలు జరుగుతుండగానే అరవ శ్రీధర్ బాధితురాలితో వీడియో చాటింగ్ చేస్తున్నట్టు ఉంది. సభలో ప్రజా సమస్యలు లేవన్నట్టు అసెంబ్లీ ప్రాంగణం నుంచే మహిళకు వీడియో కాల్ చేసి అసభ్యకరమైన రీతిలో మాట్లాడటంపై వైసీపీతోపాటు నార్మల్ నెటిజన్లు ఆన్‌లైన్‌లో విమర్శలు చేస్తున్నారు. అసెంబ్లీ గౌరవ మర్యాదలు కాలరాస్తున్నారని మండిపడుతున్నారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యేగా ఉన్న అరవ శ్రీధర్ తనను రేప్ చేసి ఐదు సార్లు అబార్షన్ అయ్యేలా చేశారని బాధితురాలు నాలుగు రోజుల క్రితం మీడియా ముందుకు వచ్చారు. తన అధికారాన్ని అడ్డంపెట్టుకొని తనను వేధింపులకు దిగారని ఆరోపించారు. దీనిపై పార్టీ పెద్దలకు, ప్రభుత్వ పెద్దలకు చెప్పినా ప్రయోజనం లేకుండా పోయిందని అందుకే మీడియా ముందుకు రావాల్సి వచ్చిందన్నారు. మీడియాతో మాట్లాడిన ఆమె తన వద్ద చాలా ఆధారాలు ఉన్నాయని చెప్పారు. తాను డబ్బుల కోసమే, లేకుండా ఎమ్మెల్యేను పెళ్లి చేసుకోవాలని ఉద్దేశంతో ఇదంతా చేయలేదని, తనకు న్యాయం జరగాలని ఆయనకు శిక్ష పడాలని డిమాండ్ చేశారు. తాను పాతిక కోట్లు డిమాండ్ చేసిందని అబద్ధమని చెప్పారు. తన వెనుక వైసీపీ ఉందనే ప్రచారాన్ని కూడా బాధితురాలు ఖండించారు. ఈ ఆరోపణలు వచ్చినప్పటి నుంచి శ్రీధర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తన తప్పు లేదని తనను బ్లాక్ మెయిల్ చేయడానికి సదరు మహిళ డీప్‌ఫేక్ వీడియోలతో పరువు తీస్తున్నారని ఆరోపించారు. కచ్చితంగా మహిళ అసలు రూపం తెలుస్తుందని అన్నారు. ఇంతలో జనసేన పార్టీ కూడా ఈ వివాదంపై స్పందించి విచారణకు కమిటీ వేసింది. వారం రోజుల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. విచారణ పూర్తి అయ్యే వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యేకు సూచించారు. అయితే ఈ వివాదం మొదలైనప్పటి నుంచి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటమే కాకుండా అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం చర్చనీయాంశంగా మారింది

### రంగంలోకి హ్యూమన్ రైట్స్ కమిషన్

వివాదం దుమారం రేపడంతో జనసేన పార్టీ అంతర్గత విచారణకు ఆదేశించింది. పార్టీ ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ఇప్పటికే దర్యాప్తు ప్రారంభించిందని సమాచారం. ఇప్పటివరకు బయటకు వచ్చిన వీడియోలు, అందులో కనిపిస్తున్న అంశాలు, వాటి నిజానిజాలపై కమిటీ సమగ్రంగా పరిశీలన జరుపుతోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ ప్రక్రియలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌తో పాటు ఆరోపణలు చేసిన వీణను కూడా కమిటీ ప్రత్యక్షంగా కలసి వివరాలు తెలుసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.ఈ దర్యాప్తులో భాగంగా ఫిబ్రవరి తొలి వారంలో జనసేన అంతర్గత విచారణ కమిటీ రైల్వే కోడూరు ప్రాంతంలో పర్యటించనుందని సమాచారం. అక్కడ స్థానిక స్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి, సంబంధిత వ్యక్తులతో మాట్లాడి ఒక నివేదిక సిద్ధం చేయనున్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఆ నివేదిక ఆధారంగా పార్టీ క్రమశిక్షణ చర్యలు ఏవైనా ఉంటే తీసుకుంటామని స్పష్టంగా తెలియజేశారు. ఈ అంశంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే సమాచారం సేకరించారని, పూర్తి నివేదిక వచ్చిన తర్వాతే తదుపరి నిర్ణయాలు ఉంటాయని అంటున్నారు.ఇదిలా ఉండగా, ఈ వ్యవహారం మరో కీలక దశకు చేరింది. వీణ తాజాగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ను ఆశ్రయించారు. తనపై లైంగిక దాడి జరిగిందని, పెళ్లి హామీతో మోసం చేశారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు సమాచారం. ఈ ఫిర్యాదును ఆమె తరఫున న్యాయవాది ఆజాద్ దాఖలు చేశారు. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈ ఫిర్యాదును స్వీకరించి విచారణకు అంగీకరించడంతో ఈ కేసు జాతీయ స్థాయిలోనూ దృష్టిని ఆకర్షిస్తోంది.అదే సమయంలో రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ కూడా స్పందించారు. ఆమె వీణతో ఫోన్‌లో మాట్లాడి ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలిపారు. ఈ ఘటనలో నిజాలు వెలికి తీసి బాధితురాలికి న్యాయం చేయడానికి కమిషన్ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. ఈ పరిణామాలన్నింటితో ఈ వ్యవహారం కేవలం రాజకీయ అంశంగా కాకుండా, చట్టపరమైన,మానవ హక్కుల కోణంలోనూ కీలకంగా మారింది. అంతర్గత పార్టీ విచారణ, జాతీయ మానవ హక్కుల కమిషన్ చర్యలు, మహిళా కమిషన్ స్పందన నేపథ్యంలో ఈ కేసులో తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయన్నది రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తిగా మారింది.

# సంజీవపురంలో చిరుతపులి సంచారం

- వృద్ధురాలిపై దాడి - తీవ్రంగా గాయపడ్డ వృద్ధురాలు
- తీవ్ర భయాందోళనలో గ్రామస్తులు
- పొలాల పనులకు వెళ్లలేకపోతున్న రైతులు



**అనంతపురం–సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా బుక్కరాయసముద్రం మండలం సంజీవపురంలో చిరుతపులి సంచారం కలకలం రేపుతోంది. పొలం పనులకు వెళ్లిన ఓ వృద్ధురాలిపై చిరుత దాడి చేయడం సర్వత్రా ఆందోళన రేకెత్తిస్తోంది. సంజీవపురం గ్రామానికి చెందిన ఆదిలక్ష్మమ్మ (60)పై చిరుత దాడి చేయగా, ఆమె తృటిలో తప్పించుకున్నారు. చెవి కింది భాగం, చేతులపై రక్కిన చిరుత.. బలమైన గాయం చేయడంతో ఆమెను వెంటనే ఆస్పత్రికి తరలించారు. చిరుత దాడి ఘటనతో మండలమంతా తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పొలాలకు వెళ్లలేకపోతున్న రైతులు.. పంటలను ఎండబెట్టివలసి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. అటవీ అధికారులు తక్షణం స్పందించాల్సి ఉంది.

# ఘనంగా బీటెక్ రవి ముందస్తు పుట్టినరోజు వేడుకలు



**వేంపల్లె – సూర్య వాస్తవం :** పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ బీటెక్ రవి ముందస్తు పుట్టిన రోజు సందర్భంగా స్థానిక పట్టణంలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని టిడిపి టౌన్ కస్టర్ ఇంచార్జ్ మహమ్మద్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహమ్మద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజ సేవలో టిడిపి ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. బీటెక్ రవి చేస్తున్న సేవలు నియోజకవర్గ అభివృద్ధికి దోహ దపడుతున్నాయని, ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. భవిష్యత్‌లో ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఫయాజ్, ఎద్దుల రాము, అతికారి రమణ, కరీముల్లా, జబీబుల్లా, శివ, బాలకృష్ణ రెడ్డి, ఇస్మాయిల్, సాయి, వెంకట రామిరెడ్డి, వెంకట శివ, తిరుమల్ రెడ్డి, షఫీ, అంజి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా ప్రథమ వార్షికోత్సవం

- చిన్నారులకు బహుమతులు అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి




**డోన్ – సూర్య వాస్తవం :** డోన్ పట్టణంలో శ్రీ షిరిడి సాయి బాబా మందిరం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం షిరిడి సాయిబాబా మందిరంలో సాయి బాబా కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంకాలం పల్లకి సేవ, సాయిబాబా ప్రవచనాలు, భగవద్గీత ఉపన్యాస కార్యక్రమం, కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా మందిరం కమిటీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి చాటకొండ శ్రీనివాసులు, మలిచెట్ల మురళికృష్ణ గౌడ్, కందుకూరు పార్థసారథి, ఆలా మల్లిఖార్జున రెడ్డి, కొండా సురేష్ శ్రీరాములు బొబ్బల శివరామిరెడ్డి పెద్ద ఎత్తున భక్తులు, ప్రజలు హాజరయ్యారు.



# డబులింజన్ డొక్కింజన్ సర్కార్‌గా తయారైంది

- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లె – సూర్య వాస్తవం :** ఎన్డీఏ పాలనలో డబులింజన్ సర్కార్ ట్రబులింజన్ సర్కార్‌గా, డొక్కింజన్ సర్కార్‌గా, డబ్బా ఇంజిన్ సర్కార్‌గా తయారైందని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలోకొస్తే కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎక్కువ నిధులు వస్తాయి, రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుంది అని ఎన్నికలకు ముందు టిడిపి కూటమి నాయకులు చెప్పారని గుర్తు చేశారు. ప్రజలు నమ్మి ఓట్లు వేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎన్డీఏ కూటమి, రాష్ట్రంలో చంద్రబాబు నేతృ త్వంలో ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాయి. అధికారం లోకి వచ్చాక రాష్ట్రంలో పరిస్థితి రివర్స్ అయింది. రాష్ట్రానికి సంజీవని లాంటి ప్రత్యేక హోదా గురించి నిన్నటి కేంద్ర బడ్జెట్లో ప్రస్తావనే లేదు. రాయలసీమకు, ఉత్తరాంధ్రకు బుందేల్ఖండ్ తరహా ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీ లేదు. కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు కర్మాగారం అడ్రస్ లేదు. దుగరాజపట్నం మేజర్ ఓడరేవు గురించి ప్రస్తావించలేదు. రాజధానికి కేంద్రం గ్రాంట్ ఇవ్వాల్సింది పోయి అప్పు తీసుకోమంటుంది.. పోలవరం బహుళార్థ సాధక ప్రాజెక్టు ఎత్తును 135 అడుగులకే కుదించింది.నిధులు కూడా అరకొరగా కేటాయించింది దీనివలన ఏమాత్రం ప్రయోజనం ఉండదు. విశాఖ, విజయ వాడ మెట్రో రైలు గురించి ప్రస్తావించలేదు. ఐఐటీ లాంటి కేంద్రీయ సంస్థలు నిధులు కొరతతో నతనడక సాగుతున్నాయి. తిరుపతి, విశాఖ, విజయవాడ విమానాశ్రయాలను అంతర్జాతీయ విమానాస్యలుగా అభివృద్ధి చేయలేదు. కాకినాడ పెట్రోల్ కెమికల్ కాంప్లెక్స్ గురించి ప్రస్తావించలేదు. కృష్ణా నది యాజమాన్యం బోటు కార్యాలయాన్ని, పోలవరం ప్రాజెక్టు అథారిటీ కార్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌కు తరలించలేదు. 9, 10 షెడ్యూల్లోని సంస్థలను తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు తరలించలేదు. మొత్తం మీద చూస్తే డబులింజన్ సర్కార్ ఆంధ్రప్రదేశ్ పాలిట ట్రబుల్ ఇంజన్ సర్కార్‌గా తయారైందని తులసి రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# తాగునీటి వాలు గుంతలకు గ్రహణం..

- చర్యలు ఎప్పుడు
- ఆమ్ ఆద్మీ పార్టీ





**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లి పట్టణంలోని తాగు నీటి వాలు గుంతలనూ, పరిశుభ్రత పాటించండి అంటూ గత కొద్ది నెలలుగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు పలు మార్లు గ్రామపంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అది అందరికీ తెలిసిన అంశమే అయితే ఇంతవరకు ఆ తాగునీటి వాళ్ళు గుంతలు పరిశుభ్రత పరచడం గాని తాగునీరు లీక్ కాకుండా చూడడం గాని వాటి నివారణ చర్యలు తీసుకోకపోవడం కారణంగా ప్రధాన రహ దారులలో మరికొన్ని గేటు వాళ్ళు గుంతలు లీకేజీలు మురికి కాలువ కూరుకుపోయిఉన్న అంశాలను స్థానిక ప్రజలు విసుకు చెంది ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కోఆర్డినేటర్ రహమతుల్లా దృష్టికి తీసుకొని వెళ్లగా, ఆయన ఆ ప్రాంతాలను పరిశీలించారు.

అనంతరం రహమతుల్లా మాట్లాడుతూ ఈ తాగునీటి గేటు వాళ్లు గుంతలు చెత్తా చెదారం మురికినీరు కూరుకుపోయి అపరిశుభ్రతగా ఉన్నందున వీటి మీద చర్యలు తీసుకొని పరిశుభ్రత పరచండి అంటూ సంవత్సరాల తరబడి గ్రామ పంచా యతీ కార్యదర్శులకు వినతి పత్రాల ద్వారా వివరించడం జరిగింది. అయినప్పటికీ ఇంతవరకు ఈ సమస్యలను గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని రహంతుల అసహనం వ్యక్తం చేశారు. ప్రజాధ నాన్ని జీతాల రూపంలో తీసుకుంటూ సమస్యలు పరిష్కరించకపోవడం ఎంత మటుకు సమంజసమని గ్రామ పంచాయతీ అధికారులకు, పాలకులనూ ఆమ్ ఆద్మీ పార్టీ తరపున సూటిగా ప్రశ్నిస్తున్నాం అన్నారు. మీకు ఏ మటుకు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే యుద్ధప్రాతిపదికన ఈ తాగునీటి గేటువాలు, గోతులో పరిశుభ్రతపరిచి లీకేజీలు కాకుండా చర్యలు తీసుకోవాలని మరో మారు మీడియా ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. అంతే కాకుండా పైప్ లైన్ కోసం తోగిన గుంతలు అక్కడ అక్కడ బూడసని కారణంగా పలువురు పాదచారులు ఆ గుంతలో పడుతున్నారని, ఎక్కడైతే గుంతలు తోగి వదిలి పెట్టేశారో వాటిని కూడా పూర్తిగా బూడిసి పాదయాచార్యాలకు ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అమ్ ఆద్మీ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

- జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** ప్రజల నుండి వచ్చే ఫిర్యాదుల పట్ల పోలీసు అధికారులు అత్యంత వేగంగా స్పందించాలని, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఎలాంటి జాప్యం సహించబోమని, అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి స్పష్టం చేశారు. సోమవారం మదనపల్లి డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన స్వయంగా పాల్గొని బాధితుల నుంచి వినతులను స్వీక రించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఫిర్యాదుదారు లతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నకిలీ పత్రాలతో జరుగుతున్న భూ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టెక్నాలజీని అడ్డం పెట్టుకుని సామాన్యులను దోచుకునే ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని సూచించారు. కుటుంబ కలహాలు, అధిక వడ్డీ వేధింపులు, ప్రేమ పేరుతో జరుగు తున్న మోసాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ కొన్ని ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి, కేసుల పురోగతిని సమీక్షించారు. "న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లెక్కిన సామాన్యుడికి భరోసా కల్పించాలి. చట్టపరిధిలో విచారణ పూర్తి చేసి, తీసుకున్న చర్యలపై సమగ్ర నివేదికను వెంటనే జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలి" అని అధికారులకు దిశానిర్దేశం చేశారు. బాధితులకు అండగా ఉంటూ, జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేయాలని పేర్కొన్నారు.

# చింతకుంట వెంకటలక్షుమ్మ నేత్రదానం





**పులివెందుల – సూర్య వాస్తవం :** పట్టణంలోని మైత్రి లే అవుట్‌లోం చింతకుంట వెంకటలక్షుమ్మ (95 సంవత్సరాలు) సోమవారం మరణించడంతో ఆమె కుమారులు రంగారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, కోడళ్ళు అమ్మణ్ణి, తులసి, మనవడు కుశల్ కుమార్ రెడ్డి, మనవరాళ్లు బిందు, శ్రావణి, పులివెందుల దేవాలయాల కమిటీ చైర్మన్ సుధీకర్ రెడ్డిలు నేత్రదానానికి అంగీకరిస్తూ జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజు లకు సమాచారం ఇవ్వడం తో టెక్నీషియన్ ప్రశాంత్ కుమార్‌తో కలసి మృతురాలి గృహం వద్ద పార్థివ దేహం నుండి కార్నియా లను సేకరించి కడప ఎల్‌వి ప్రసాద్ నేత్రాల యానికి పంపినట్టు రాజు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తి లేదా సన్నిహితులు వయసుతో సంబంధం లేకుండా ఎవరు మరణించిన నేత్రదానం పై అవగాహన కలిగి 9966509364కి సమాచారం అందించినట్లు అయితే ఒక వ్యక్తి మరణానంతరం మట్టి లో కలిసి పోయే నేత్రాలు దానం చేయడం ద్వారా అంధత్వం తో బాధ పడుతున్న ఇద్దరు అంధుల కు చూపు ఇస్తూ, మనిషి మరణించిన ఈ లోకాన్ని చూసే బృహత్కార్యం ఒక్క నేత్రదానం మాత్రమే కావున ప్రతి కుటుంబం నేత్రదానం చేసేందుకు ముందుకు వచ్చి అంధ రహిత సమాజం కోసం పాటు పడాలన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞత అభినందనలు తెలిపారు.

# పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

- ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ 2.13 లక్షల చెక్కులు పంపిణీ
- రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా 18 నెలల్లో రూ.10 కోట్ల సీఎంఆర్ ఎఫ్ మంజూరు
- మంత్రి కృషితో వెంటనే ఆర్థిక సాయం మంజూరు
- కార్యకర్తలకు అండగా నిలుస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి
- పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం కొండంత భరోసా
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో – సూర్య వాస్తవం :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాయచోటి పట్టణంలోని తమ క్యాంపు కార్యాల యంలో సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద190 మంది లబ్ధి దారులకు రూ. 2.13లక్షల చెక్కులను అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ.... పేద ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం కొండంత భరోసానిస్తోంద న్నారు. పేదల ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలవెన్నంటి ఉంటుంద న్నారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించి ఆలోచించే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పది కాలాల ంపాటు ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలందరూ ఆయనను ఆశీర్వదించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. సీఎంఆర్ ఎఫ్ ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కేవలం 18 నెలల్లోనే రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా రాయచోటి నియోజకవర్గంకి దాదాపు 10 కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయించడం జరిగింద న్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు చేయించడం జరుగు తుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులందరూ రాష్ట్ర ముఖ్యమంత్రికి, నారా లోకేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపాలని మంత్రి ఆకాంక్షించారు..



# కాపునేత అంటే అంబటి ఒక్కరే కాదు

- గతంలో పవన్ కళ్యాణ్‌పై దూషించినప్పుడు.. అప్పుడు ఎక్కడున్నారు.. ఆ నేతలు
- నిజమైన కాపు నేత అంటే పవన్ కళ్యాణ్



**వేంపల్లె – సూర్య వాస్తవం :** రాష్ట్రంలో కాపు నేత అంటే అంబటి రాంబాబు ఒక్కరే కాదని.. ఈ విషయాన్ని వైసిపిలో ఉంటూ తాము కాపు నేతలంటూ చెప్పుకునే వాళ్లు గుర్తు పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ వేంపల్లె మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. సోమవారం స్థానిక రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసీపీకి చెందిన అంబటి రాంబాబు గురించి వేంపల్లెకు చెందిన కొందరు కాపునేతలు మాట్లాడడం శోచనీయ మన్నారు. కాపు నేతలకు కూటమి ప్రభుత్వంలో అన్యాయం జరుగు తుందని, కాపుల ఎదుగుదలకు జీర్ణించుకో లేక పోతుందని చెప్పడం అవాస్తవం అన్నారు. అలాగే ముద్రగడ్డ పద్మానాభ రెడ్డి గురించి కూడా తెరపైకి తెచ్చారని, గతంలో పవన్ కళ్యాణ్‌ని ఓడించకపోతే తన పేరును మార్చుకుంటా! అని చెప్పి ముద్రగడ్డ పద్మానాభరెడ్డి అని పేరు మార్చుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా గత వైకాపా ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ మీద, ఆయన కుటుంబ సభ్యులపైన అసభ్య కరంగా మాట్లాడినప్పుడు.. అప్పుడు ఎక్కడున్నారు ఆ కాపు నేతలు అని ప్రశ్నించారు. కాపునేత అంటే కేవలం అంబటి రాంబాబు మాత్రమే కాదని, పవన్ కళ్యాణ్ కూడా కాపునేత అని అన్నారు. నిజమైన కాపు నేత పవన్ కళ్యాణ్ అని, కాపులంతా ఆయన వెంటే నడుస్తారన్నారు. అంబటి రాంబాబు ఉద్యమ నేత కాదని, కేవలం పవన్ కళ్యాణ్ ని విమర్శించేందుకే ఆయనను ఉద్యమ నేతగా వైసీపీ అభివర్ణిస్తుందన్నారు. ఇలాంటి వారిని ఆ పార్టీ పెంచి పోషి స్తోందన్నారు. తిరుమల కల్తీ లడ్డు విషయంపై మభ్య పెట్టెందుకు, దారి మళ్లించేందుకు అంబంటి రాంబాబు వంటి వారిని బలిపశువు చేశారే తప్ప మరోకటి లేదన్నారు. గత 40 ఏళ్ల పైబడి సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగి, నిత్యం రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్న ఏపి సిఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఆ కాపునేతలు ఏలా సమర్థిస్తారో చెప్పాల న్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం ఉపాధ్యక్షులు ఎడాల రామచంద్ర, ఎద్దుల రామచంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, కాపునేతలు గాలిహరి ప్రసాద్, పిపి చెంద్రాయుడు, కంతూరి వెంకటేష్, మల్లి కార్జున, వేమయ్య, ఎడాల నాగార్జున, నామా శ్రీనివాసులు, పసుపులేటి నాగరాజా, కలమళ్ల ప్రసాద్, వేమనారాయణ, సోము దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ గ్రీవెన్స్‌లో 108 వినతులు స్వీకరణ






**అనంతపురం క్రైమ్ – సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ సోమవారం నాడు స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి చట్టపరిధిలో పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా...ఈ కార్యక్రమానికి హాజరైన పిటిషనర్లు మరియు వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ వారి సహకారంతో ఉచిత భోజన ఏర్పాట్లు చేయడం జరిగింది. పోలీసు అధికారులు పాల్గొని స్వయంగా వారే భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా ప్రజలు జిల్లా పోలీస్ యంత్రాంగానికి, ఇస్కాన్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అశ్విని మణిదీప్, అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేస్తాం

## - కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి

**డోన్ – సూర్య వాస్తవం:** ప్యాపిలి మండలంలోని గుట్టలపల్లె ,వంక మేటుపల్లి, కౌలుపల్లె,బురుగుల గ్రామాల్లో జరుగుతున్న తాగునీటి పైపుల పునరుద్ధరణ పనులను సోమవారం డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పరిశీలించారు.



గ్రామ ప్రజలకు ఎటువంటి అంతరాయం లేకుండా శుద్ధమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పైపుల మార్పిడి, లీకేజీల నివారణ, సరఫరా లైన్ల బలపరచడం వంటి పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో మరియు గ్రామ ప్రజలతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడవద్దని, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చారు.గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను అడిగి తెలుసుకుని, అవసరమైన చోట అదనపు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. ప్రజలకు మౌలిక వసతుల మెరుగుదల ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# పాఠశాల వార్షికోత్సవానికి తులసి రెడ్డిని ఆహ్వానించిన ఉపాధ్యాయులు



**వేంపల్లె – సూర్య వాస్తవం :** నేడు వేంపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వార్షికోత్సవం జరుగుతుంది. ఈ వార్షికోత్స వానికి ముఖ్య అతిథిగా రావలసిందిగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగాంజనేయులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, వెంకట్ రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాల్గొంటారని తులసి రెడ్డి చెప్పారు.

# విద్యార్థులను అభినందించిన డైరెక్టర్ కుమారస్వామి గుప్తా



**వేంపల్లె – సూర్య వాస్తవం :** ఇటీవల కడప నగరంలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా యువజన సేవలు ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యువత విధాన ముసాయిదా 2025 రూపకల్పన కార్యక్రమ శిబిరం వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో జరిగింది. ఈ రూపకల్పనలో పాల్గొన్న ట్రిబుల్ ఐటీ విద్యార్థులను డైరెక్టర్ కుమారస్వామి గుప్తా హృదయపూర్వకంగా అభినందించారు. ఈ ముసాయిద రూపకల్పనలో యువ నాయకత్వం, జాతీయ అభివృద్ధికి యువత భాగస్వామ్యం, డిజిటల్ మౌలిక వసతులు, జాతీయ విద్యా విధానం, విద్యా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి స్వచ్ఛంద సేవలు, మాన వుల ఆరోగ్యం, శ్రేయస్సు, పర్యావరణం మరియు వాతావరణ మార్పు చర్యలు అనే వివిధ అంశాలపై విద్యార్థులు తమ అభిప్రా యాలు ఆలోచనలను స్పష్టంగా ప్రదర్శించి ప్రజెంటేషన్ ఇచ్చిన విధానం, విద్యార్థులు చూపిన చురుకుదనం, ఆలోచన విధానం, సృజనాత్మకత, సామాజిక బాధ్యత భావం అభినందనీయమని ఆయన అన్నారు. జాతీయస్థాయి యువత విధాన ముసాయిదా రూపకల్పనలో ట్రిబుల్ ఐటీ విద్యార్థుల భాగస్వామ్యం ట్రిబుల్ ఐటీ ప్రతిష్టను పెంచిందని పరిపాలన అధికారి డాక్టర్ పెనుగొండ రవి కుమార్ తెలిపారు. ట్రిబుల్ ఐటీ ఉన్నత విద్య, పోటీ పరీక్షల అధికారి డాక్టర్ డి.కోనప్ప నేతృత్వంలో విద్యార్థులు పాల్గొన్నారని డీన్ ఆఫ్ అకాడమిక్ రమేష్ కైలాస్ తెలిపారు. ఈ అభినందనీయ కార్యక్రమంలో ట్రిబుల్ ఐటీ పర్చేసింగ్ డిపార్ట్మెంట్ అధికారి మదన్మోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సత్వరం పార్కును క్లీన్ చేయండి

## - మాజీ ఇన్‌ఛార్జి సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు

**వేంపల్లె – సూర్య వాస్తవం :** వేంపల్లి గ్రామపంచాయతీ లోగల పార్కును యుద్ధ ప్రాతిపదికన క్లీన్ చేయాలని మాజీ ఇన్చార్జి సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు ఆదేశించారు. వేంపల్లి గ్రామపంచాయతీ నందు గల పార్క్‌ను రోజు వందలాదిమంది క్రీడల కోసం, వాకింగ్ కోసం, కుటుంబాలతో కలిసి వీక్షించేందుకు వస్తున్నారు. అలాంటి పార్కులో అపరిశుభ్రంగా ఉంది, పార్కులో మరమ్మ తులు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయి. వాకర్లకు, క్రీడా కారులకు, వీక్షకులకు



ఇబ్బందిగా ఉందని వేంపల్లి గ్రామ ప్రజలు సమస్యను మాజీ ఇన్చార్జి సర్పంచ్ ఆర్. శ్రీనివాసులుకు తెలియజేయడంతో ఆయన సత్వరం స్పందించి పార్కును సందర్శించి 24 గంటల్లో అపరిశుభ్రంగా ఉన్న పార్కును శుభ్రపరచాలని గ్రామపంచాయతీ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సునీల్, వైసీపీ నాయకులు దివాకర్, శీను మొదలగున్నవారు పాల్గొన్నారు.

# బండ్ల గణేష్ సంకల్పయాత్రకు కడపలో ఘన స్వాగతం

## - జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

**వేంపల్లె –సూర్యవాస్తవం:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి మొక్కు తీర్చుకునే సంకల్పంతో సినీ యాక్టర్, నిర్మాత బండ్ల గణేష్ చేపడుతున్న సంకల్ప యాత్రలో భాగంగా పాదయాత్ర చేస్తూ కడప జిల్లాకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పులి వెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత డా. దాసరి రవిశంకర్ బండ్ల గణేష్‌ను సాదరంగా స్వాగతించి, శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. రవిశంకర్ మాట్లాడుతూ సంకల్ప యాత్ర విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాపు నాడు జిల్లా అధ్యక్షుడు కె.పి. వెంకట రమణ, హరి, గోసల ఆంజనేయులు, నాగ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



# పీజీఆర్ఎస్ అర్జీలకు సకాలంలో నాణ్యతతో పరిష్కారం చూపాలి

**- జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో సోమవారం అన్నమయ్య జిల్లా మదనపల్లి కేంద్రంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లాకళ్యాణి, జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు,జి ఎస్ డబ్ల్యూ ఎస్ లక్ష్మీపతి, ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ అర్జీలకు సకాలంలో, నాణ్యతతో పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పిజిఆర్ఎస్ అర్జీలకు సంబంధించి ఉన్నతాధికారులతో సమీక్ష చేస్తున్నారన్నారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో నేరుగా మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు వారి పరిధిలో ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. డివిజన్, నియోజకవర్గ, మండల స్థాయి ప్రత్యేక అధికారులు వారికి కేటాయించినమండలాలను, గ్రామాలను పర్యటించి అక్కడి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. జిల్లాలోని ఆయా శాఖల అధికారులు వారికి కేటాయించిన లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు క్రమశిక్షణతో పని చేయాలని తెలిపారు.



**ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు**

తంబళ్లపల్లి మండలం పంచాలమర్రి పంచాయతీ పరిధిలోని ఆర్ఆర్ కాలనీకు చెందిన టి.నరసింహులు ప్రమాదవ శాత్తు ఎడమకాలు పూర్తిగా నలిగిపోయిందని ఏ పని చేయలేకపోతున్నానని సదరం సర్టిఫికెట్ కింద 85 శాతం వికలాంగత్వం ఉందని తనకు దివ్యాంగ పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. తంబళ్లపల్లి మండలం కోటకొండ గ్రామపంచాయతీ పరిధిలోని బి ఎస్ఆర్ వడ్డీపల్లి నందు ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2019-20 సంవత్సరంలో ఇల్లు మంజూరు చేశారని, ఇంటిని కొంతమేరకు ప్రారంభించడం జరిగిందని, ఈ ఇంటికి సంబంధించి ప్రభుత్వం నుండి వచ్చే డబ్బులకు గాను సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌లో అకౌంటును తెరవడం జరిగిందని ఇప్పటివరకు పైకం జమ కాలేదని ఈ విషయాన్ని తమరు పరిశీలించి మంజూరు చేయవలసిందిగా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. మదనపల్లి పట్టణంలోని రామారావు కాలనీకి చెందిన జానకమ్మ తన భర్త తేదీ. 10.07.2017న మరణించడం జరిగిందని తాను నిరుపేదనని ఏ ఆధారము లేదని జీవనం కష్టంగా ఉన్నదని వితంతు పెన్షన్ ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్‌కు విన్నవించుకున్నారు.

ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్‌కి వివిధ రకాల అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లాకు నిధులు కేటాయించకుండా

# మొండి చేయి చూపిన డబుల్ ఇంజిన్ సర్కార్

**గుత్తి - సూర్య వాస్తవం:** గుత్తి పట్టణంలో అనంతపురం రోడ్డు సత్యాసాయి పంపు పంప్ హౌస్ దగ్గర సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్ జిల్లా ప్రజలకు మొండి చేయి చూపిన కేంద్ర బడ్జెట్ పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతా రామన్ ప్రవేశపెట్టిన 52 లక్షల కోట్ల బడ్జెట్‌లో రాష్ట్రానికి, సర్కార్ అని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర కూ టమి ప్రభుత్వం విఫలమైందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు వి.నిర్మల విమర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం రూ.33 .18 కేంద్ర బడ్జెట్ సుమారు 2026- 27 ఆర్థిక సంవత్సరానికి ఆమోదం పొందింది ఇది ఉమ్మడి జిల్లా స్థాయి లో విద్య,పఠనం మరియు పాఠశాల- పరిశ్రమలకు పెట్టబడుతుంది. అ నంతపురం జిల్లాకు జిల్లా ప్రజలకు ఉపయోగపడే మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి దే శాని కంతటికి రూ.30 వేల కోట్లు కేటాయించారు. దీనివల్ల అనంతపురం జిల్లాలో నిధుల సమస్యతో ఉపాధి హామీ పనులు నిలిపేసే ప్రమాదం ఉన్నది. మరోవైపున కొత్త పథకానికి 95 వేల కోట్ల రూపా యలు విబిజీ రాంజీ ఇది యంత్రాలకి



కాంట్రాక్టర్లకు ఉపయోగపడుతుంది తప్పక ఏమాత్రం ఉపయోగ పడ దు.అనంతపురం జిల్లాకు నామమాత్రమైన నిధులు వస్తాయి. దీని వల్ల వ్యవసాయ కార్మికులు వలసలు పె రుగు తాయి.కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. విశాఖ ఉక్కు,వెనుకబడిన ప్రాం తాల అభివృద్ధి,రాజధాని నిర్మాణానికి నిధులు కేటాయించకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఒక్క ప్రాజెక్టు కూడా రాష్ట్రానికి ఇవ్వలేదని అన్నారు.మన రాష్ట్రానికి కేం ద్రం సహాయం చేస్తున్నదని కూటమి నేతలు రోజూ గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. ఈ బడ్జెట్‌లో రాష్ట్రాలకు విడుదల చేయాల్సిన ని ధుల్లో రూ.2 లక్షల కోట్లు కోతపెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు కనుకూలంగా దేశ సంపద,ఖనిజ సంపదను దోచుకోవడా నికి ప్రైవేట్ శక్తులకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందని,రాష్ట్రానికి,దేశ ప్రజలకు అన్యాయం చేసి కేంద్ర నిధు ల ను కార్పొరేట్లకు పందేరం చేస్తున్న కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాల ని,రాష్ట్రానికి నిధులు సాధించడాని కి ఉద్యమించాలని ప్రజలకు సిపిఐ (యం)గుత్తి మండల కమిటీ కోరుతున్నది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిపిఎం నాయకులు, కార్యకర్తలు అశోక్, మల్లేష్, ప్రశాంత్, వన్నూర అమ్మ, ఊర్మిళ, జయమ్మ, రాము, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు వివాద భూమిలో ప్రవేశం నిషేధం

**- హెచ్చరిక బోర్డు ఏర్పాటు : తహసీల్దార్ శ్రీనివాసులు**




**దక్కిలి- సూర్య వాస్తవం:** దక్కిలి మండలం, దక్కిలి సర్వే నంబరు 113-19లోని భూమి కోర్టు పరిధిలో వివాదంలో ఉన్నందున, తదుపరి కోర్టు తీర్పు వెలువడే వరకు ఆ స్థలంలోకి ఎవ్వరూ ప్రవేశం చేయరాదని తహసీల్దార్ ఎం. శ్రీనివాసులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆయన ఆదేశాల మేరకు సోమవారం సంబంధిత స్థలంలో సోమవారం రెవిన్యూ సిబ్బంది హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు.మండలంలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యంగా కోర్టు వివాదాల్లో ఉన్న భూముల విషయంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్న భూముల జోలికి వెళ్లడం, అక్కడ నిర్మాణాలు చేపట్టడం లేదా ఆక్రమణలకు పాల్పడటం చట్ట విరుద్ధమని, అలా చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా రెవెన్యూ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని, ప్రజలు కూడా అక్రమాలకు సహకరించకుండా అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ కోరారు.



# 7ఎస్ సైడ్ ఫుట్‌బాల్ విజేత ఎన్ఎఫ్‌సి

**నాయుడుపేట - సూర్య వాస్తవం:** నెల్లూరు జిల్లా కొత్తూరు గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన తిరుపతి, నెల్లూరు,ప్రకాశం జిల్లాల 7 ఎస్ సైడ్ ఫుట్ బాల్ టోర్నమెంట్‌లో నాయుడుపేట ఫుట్ బాల్ క్లబ్ జట్టు వారు గెలుపొందారు. ఈ టోర్నమెంట్లో 14 జట్లు పోటీ పడ్డాయి.నాయుడుపేట ఫుట్ బాల్ క్లబ్ (ఎన్ఎఫ సి) జట్టు తన సత్తా చాటి టోర్నమెంట్ విజేతగా కప్పు సొంతం చేసుకుంది. ఈ సందర్భంగా గెలుపొందిన నాయుడుపేట ఫుట్ బాల్ క్లబ్ క్రీడాకారులకు కొత్తూరు ఫుడ్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కప్పుతో పాటు నగదు బహుమతిని అందజేసి,అభినందనలు తెలియజేశారు. అనంతరం నాయుడుపేట ఫుడ్ బాల్ క్లబ్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఫుడ్ బాల్ క్లబ్ కోచ్ షేక్ గౌస్ బాషా, సిరాజ్, అరుణ్ కుమార్, వినోద్ పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.



# మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** రాయచోటి ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన డేవిడ్ లివింగ్ స్టోన్ సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి పూల బొకే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన నెల్లూరు నుంచి పదోన్నతిపై ఇక్కడికి రావడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... రాయచోటి నియోజకవర్గంలో ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తకుండా రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఏపీఎస్పీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డేవిడ్ లివింగ్ స్టోన్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు మోసం చేస్తే చర్యలు తప్పవు

**- పత్తికొండ పట్టణంలో ఆకస్మిక తనిఖీలు చేసిన తూనికలు కొలతల శాఖ అధికారులు**



**పత్తికొండటౌన్ -సూర్యవాస్తవం:** వినియోగదారులకు నష్టం వాటి లేదా వ్యాపారులు వివరిస్తే, తూనికలు కొలతల్లో సక్రమంగా లేకుండా వినియోగదారులకు మోసం చేస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఆదోని తూనికల కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాసులు అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండలో ఆయన కిరాణా దుకాణాలు, హార్డ్వేర్ షాపులపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కిరాణా షాపుల్లో నూనె డబ్బాలు, బియ్యం ప్యాకెట్లు తూకాలు నిర్వహించి వాటి వివరాలు నమోదు చేసుకున్నారు. నిబంధనలు లేని తక్కువ తూకం గల ఐదు షాపులపై కేసులను నమోదు చేశామన్నారు. ఇందులో మూడు కిరాణం రెండు హార్డ్వేర్ షాపులు ఉన్నాయన్నారు. దుకాణ యజమానులు తప్పకుండా నిబంధనలు పాటించాలని, అలాగే తూనికే యంత్రాలకు తప్పకుండా సీల్ వేయించుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించని ఐదు దుకాణాలపై రూ.35 వేలు ఫైన్ విధించామన్నారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ మండలి డివిజన్ అధ్యక్షుడు సూరజ్ నబి, తూనికల కొలతల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింహ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ రంగడు



**పులివెందుల - సూర్య వాస్తవం :** పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్స వాలలో భాగంగా రెండవ రోజు అయినా సోమవారం నాడు సింహ వాహనంపై భక్తులకు శ్రీదేవి, భూదేవి సమేతులైన శ్రీ రంగనాథ స్వామి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రధాన అర్చకులు కృష్ణ రాజేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటిరోజు స్వామివారికి ప్రసాద పంపిణీ కార్యక్రమానికి తుపాకుల ప్రసాద్, సోమవారం ప్రసాద పంపిణీకి శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు కుటుంబ సభ్యులు సహకరించారని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆలయ ఈవో కె.వి.రమణ ఉబయదారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు ముడుమాలలో పట్టాదారు పుస్తకాలు పంపిణీ



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం :** బ్రహ్మంగారిమఠం మండలం, ముడమాల రెవెన్యూ గ్రామాల పరిధిలోని రైతులకు మంగళవారం నాడు నూతన పట్టాదారు పాసు పుస్తకాలను ముడమాల గ్రామం నందు పంపిణీ చేయడం జరుగుతుందని తాసిల్దార్ కార్తీక్ తెలియజేశారు.ఈ అవకాశాన్ని రైతు తమ పాత పట్టదారు పాస్ పుస్తకాలు రెవెన్యూ సిబ్బందికి అందజేసి, నూతన పట్టాదారు పాస్ పుస్తకం తీసుకువెళ్లాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ముడుమాల రెవెన్యూ గ్రామాల పరిధిలోని ప్రతి రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నాయుడుపేటకు ఆటోనగర్ అవసరం

**- ఆర్డీఓకు మెకానిక్స్ వినతి**
**- 50 ఏళ్లుగా రోడ్డు పక్కనే జీవనం... స్థిర స్థలం లేక ఇబ్బందులు**
**- ఎమ్మెల్యే ఇచ్చిన హామీ అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**నాయుడుపేట - సూర్య వాస్తవం:** నాయుడుపేట పట్టణంలో ఆటోనగర్ ఏర్పాటు చేయాలని కోరుతూ నాయుడుపేట మెకానిక్స్ అసోసియేషన్ యూనియన్ సభ్యులు సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, గత 50 సంవత్సరాలుగా పట్టణంలో మెకానిక్స్ రోడ్డు పక్కన, ఎలాంటి స్థిరమైన స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ ఉపాధి పొందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోనగర్ ఏర్పాటు చేస్తామని గతంలో ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అవి అమలుకాలేదని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆటోనగర్ ఏర్పాటు విషయంలో ఖచ్చితమైన హామీ ఇచ్చారని, ఆ హామీని కార్యరూపంలోకి తీసుకురావాలని వారు కోరారు. ఆటోనగర్ ఏర్పాటుకు ఆర్డీవో కూడా సహకరిస్తామని తెలిపినట్లు యూనియన్ నాయకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రమేష్, నజీర్, కాలేషా, చిరంజీవి, ఆలీ తదితరులు పాల్గొన్నారు.

# బీసీవై స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కాటూరు సుధాకర్‌కు చోటు



**నాయుడుపేట- సూర్య వాస్తవం :** భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా తిరుపతి జిల్లాకు చెందిన కాటూరు సుధాకర్‌ను పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ నియమించారు. పార్టీ ఆశయాల పట్ల సుధాకర్ చూపుతున్న అంకితభావం, క్షేత్రస్థాయిలో ప్రజలతో ఉన్న బలమైన అనుబంధాన్ని గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా కాటూరు సుధాకర్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమించిన పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తానని అన్నారు. తిరుపతి జిల్లాలో బిసివై పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని, సామాన్య ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు. పార్టీ ఆశయ సాధనే ధ్యేయంగా ముందుకు సాగుతానని స్పష్టం చేశారు.

# ఖాద్రీశుడి నిత్య అన్నదానానికి విరాళం



**కదిరి - సూర్య వాస్తవం :** శ్రీమత్ ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించు నిత్యాన్నదాన పథకానికి అనంతపురం వాస్తవ్యులైన శ్రీ చంద్ర మోహన్ గుప్తాతోపాటు కుటుంబ సభ్యులైన రాఘవేంద్ర, నటరాజ్, కావ్యరాణి స్వామి వారి దర్శనార్థం హాజరై స్వామి వారి అన్నదాన కార్యక్రమానికి తమ వంతు విరాళం ప్రకటించారు. అన్నదాన పతకమునకు సోమవారం రూ.10,00,000 లను విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ డిప్యూటీ కమిషనర్ కార్యనిర్వహణాధికారి వెండిదండి శ్రీనివాస రెడ్డి శ్రీస్వామి, అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి స్వామి వారి శేష వస్త్రం చిత్ర పటం, ప్రసాదం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ట్రస్ట్ బోర్డు మెంబెర్ అశ్వర్థనారాయణ పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు పంగనామాలు పెట్టిన కేంద్రం

## డా. ముచ్చుకోట సురేష్ బాబు



**అనంతపురం - సూర్య వాస్తవం:** "అంతన్నాడు ఇంతన్నాడే గంగరాజు.. నట్టేట్లో ముంచేసాడే గంగరాజు" అన్నట్లు ఉంది తెలుగు రాష్ట్రాల పరిస్థితి .కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026--27 కేంద్ర బడ్జెట్‌లో రెండు తెలుగు రాష్ట్రాలకు కేటాయింపులు లేకుండా నిట్టనిలువునా ముంచారు. తెలంగాణ రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించడం పై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. రూ.45.48 లక్షల కోట్ల భారీ బడ్జెట్‌లో కీలక రంగాల్లో తెలంగాణకు ఒక్క రూపాయి కేటాయింపులు లేకపోవడం అన్యాయం. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, జీహెచ్ఎంసీ పరిధిలో అభివృద్ధి పనులు, హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు కేంద్ర సహకారం లభించలేదు. 10,000 కోట్ల బయోఫార్మా శక్తి పథకంలో, జీనోమ్ వ్యాలీ వంటి బలమైన బయోఫార్మా వ్యవస్థ, టీకా తయారీలో తెలంగాణ కీలక పాత్ర ఉన్నప్పటికీ రాష్ట్రానికి అవకాశం కల్పించలేదు. అలాగే ఎలక్ట్రానిక్ భాగాల తయారీ, కెమికల్ పార్కులు, స్పోర్ట్స్ గూడ్స్ తయారీ, ఆరెంజ్ ఎకానమీ, మెడికల్ వాల్యూ హబ్స్, అంతర్గత జలమార్గాలు, సెమీకండక్టర్ అభివృద్ధి వంటి రంగాల్లో కూడా తెలంగాణను పక్కన పెట్టారు సింగరేణి బొగ్గు ప్రాంతంలో అరుదైన ఖనిజాల ఆనవాళ్లు ఉన్నప్పటికీ, వాటి అన్వేషణ ప్రాజెక్టుల్లో రాష్ట్రానికి చోటు కల్పించలేదు. అభివృద్ధి కార్యక్రమాల కోసం 4% ఆర్థిక లోటు అనుమతి ఇవ్వాలని తెలంగాణ విజ్ఞప్తిని కేంద్రం తిరస్కరించగా, తెలంగాణకు మాత్రం 4.3% లోటు కొనసాగించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ అన్యాయాన్ని సరిదిద్దాలని కోరుతూ, రాజకీయాలకు అతీతంగా తెలంగాణకు చెందిన ఎంపీలు అందరూ కలిసి ప్రధాని నరేంద్ర మోదీని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలవాలని రాష్ట్ర ప్రభుత్వం పిలుపునిచ్చింది. కేంద్ర బడ్జెట్ 2026-27లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ లేవు. విశాఖ ఎకనామిక్ జోన్‌కు ?5,000 కోట్లు కోరినా, బడ్జెట్‌లో చూపించలేదు. పోలవరం కు క్రితం బడ్జెట్ మరణ శాసనం రాసినట్లు దాన్ని 135'కి బడ్జెట్ లో డెడ్ స్టోరేజీకి పరిమితం చేస్తే కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిని పెట్టిన దాన్ని తిరిగి సవరించుకోలేదు. 150 అడుగుల ఎత్తున పూర్తిస్థాయిలో నీరు నిలబెట్టి, (960 వీఔ దాదాపుగా పూర్తయిన పవర్ ప్రాజెక్టు నడవాలంటే అవసరం), పునరావాసం పూర్తి ప్యాకేజీ కి ఇంకా ఇవ్వాల్సిన దాదాపు 37 వేల కోట్లలో ఒక్క రూపాయి ఈ బడ్జెట్లో పెట్టలేదు. అమరావతి పునర్నిర్మాణం ఇతర కొన్ని నగరాల అభివృద్ధి పథకంలో భాగమే--- రూ.1,128.91 కోట్లు. (ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్ మెంట్ కోసం రూ.432.09 కోట్లు. పట్టణ తాగునీరు, మురుగు నీటి వ్యవస్థలకు రూ.800 కోట్లు. రోడ్లు, వంతెనలు అభివృద్ధికి రూ.350 కోట్లు. గ్రామీణ రహ దారుల అభివృద్ధికి రూ.500.99 కోట్లు. ప్రకృతి వ్యవసాయానికి రూ.155.32 కోట్లు సెవరేజ్ వర్క్సుకు). ప్రత్యేక గ్రాంట్ తో కాకుండా అమరావతి అప్పులతో కట్టుకోవాలి. బీజేపీ అధ్యక్షుడు ఎంపీలు ఇంతకుముందు కొండ బద్దలు కొట్టి నట్టు చెప్పిన మాటలు సంవత్సరానికి రూ.15,000 కోట్లు. నాలుగు సంవత్సరాలు అది కూడా పూర్తి సహాయం (గ్రాంట్) హామీ గాల్లోకి ఎత్తేసారు. గట్టిగా మాట్లాడే ఒక్క రాజకీయ నాయ కుడు కూడా కనపడటం లేదు. ఆంధ్ర ప్రదేశ్ పరిస్థితి మరీ దౌర్భాగ్యంగా ఉంది. పులికాట్ సరస్సు వద్ద బర్డ్-వాచ్ ట్రైల్స్ అభివృద్ధికి కేటాయింపులు లేవు. 15 లక్షల మంది యువకులు పారిశ్రామిక అధిపతులుగా మారటానికి రావలసిన ఇన్సెంటివ్స్ విభజన హామీల్లో చాలా గుజరాత్‌కు ఎత్తుకుపోయిన గద్దలు బర్డ్ వాచింగ్ చేయమంటున్నారు.

### అదానీకి పారిశ్రామిక లాభాలు

డేటా సెంటర్ టాక్స్ హాలిడే (2047 వరకూ)ఆదాని కి కట్టబెట్టారు. (విశాఖ/అనకాపల్లి ?22,002 కోట్ల ప్రాజెక్ట్)కు డైరెక్ట్ లాభం15% సేఫ్-హార్బర్ రేట్ ద్వారా రైడెన్ ఇన్ఫోటెక్ కు చేకూరనుంది. . గంగవరం పోర్ట్, . సాగరమాలా ఎక్స్‌పాన్షన్‌లో ఉత్తర తీర పోర్టులకు ప్రాధాన్యత. రేర్ ఎర్త్ మినరల్స్ ఎగుమతులకు ప్రత్యేక ఉపయోగం కల్పించారు. నక్కపల్లి పోర్టు గుజరాతి వ్యాపారి మిట్టల్ (మెటల్స్/)గ్ ఎలక్ట్రో లైజర్ మాన్యుఫాక్చరింగ్ ఇన్సెంటివ్స్ రేవు అనుబంధంగా స్టీల్ మెటల్ ఎగుమతులకు లాభం చేకూర్చే విధంగా ప్రణాళిక రూపొందించారు. . రేర్ ఎర్త్ మినరల్స్ (4 రాష్ట్రాలకు ?8,200 కోట్లు)ఆంధ్రలో ఆదాని గ్రూప్ (శ్రీకాకుళం) - బీచ్ సాండ్ మినరల్స్ (గార్నెట్, మోనాజైట్) మైనింగ్‌ఆదాని ఢ స్పైస్ ఇన్ఫ్రా జేవీ ద్వారా కార్యకలాపాలు. ఇంతకుముందు తెలుగువారి చేతిలో ఉండేది ఇప్పుడు ఆపేశారు. ఇంకా చాలామంది గుజరాతి వ్యాపారుల మయం అయితే ఆంధ్రలో ఉన్న యువత సెక్యూరిటీ గార్డు డ్రెస్సులు వేసుకుని వారి కంపెనీలకు కాపలా దారులుగా ఉన్నారు. రైల్వే బడ్జెట్: ఆంధ్రప్రదేశ్ ప్రసక్తి లేదు. అయితే ముంబై నుంచి హైదరాబాద్ నుంచి చెన్నై మరియు బెంగళూరు వేసే హై స్పీడ్ రైల్వే నెట్వర్క్ లో ఆంధ్రప్రదేశ్ కూడా మధ్యలో ఉంది కాబట్టి ఉంది. బుల్లెట్ ట్రైన్: ముంబై-అహ్మదాబాద్, ఢిల్లీ-వారణాసి, చెన్నై-మైసూరు మాత్రమే ప్రస్తావన. క్రితం సారి తెలంగాణకి ఒక కోటి రూపాయలు మాత్రం రైల్వే బడ్జెట్ లో పెంచి వాళ్ళ రెండు రాష్ట్రాలకి 15 వేల కోట్ల రూపాయలు పైగా పెంచారు. ఆ రెండు రాష్ట్రాలకి 61 వేల కోట్ల రూపాయల పైన కేటాయించారు. విశాఖ, హైదరాబాద్ విజయవాడ ప్రాజెక్టుల ప్రత్యేక మెన్షన్ లేదు . తెలంగాణకు ఒక జాతీయ జల ప్రాజెక్టు గత 12 ఏళ్లలో కేటాయించలేదు. ఈ బడ్జెట్ ఆంధ్రప్రదేశ్ యువత పారిశ్రామిక మార్పుకు పెద్ద ఉపయోగం లేదు. స్పెషల్ స్టేటస్, ఇండస్ట్రియల్ ప్యాకేజీలు లేవు. అదానీ, మెటల్స్ వంటి పెద్ద కార్పొరేట్లకు మాత్రమే పరోక్ష ఇన్సెంటివ్స్ .

# 8వ పే కమిషన్ సత్వరమే అమలు చేయాలి

**- ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎమ్.యూ నాయకులు ఎస్ఎండి గౌస్ బాషా**
**- ఎస్.డబ్ల్యూ.ఆర్.ఎమ్.యూ టి.ఎం.ఓ బ్రాంచ్ రైల్వే ఉద్యోగుల డిమాండ్స్ డే ఆచరణ**



**బెంగళూరు - సూర్య వాస్తవం :** ఢిల్లీలోని ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ ( ఏఐఆర్ఎఫ్) పిలుపు మేరకు ఏర్.జీ.ఎస్ శివ గోపాల్ మిశ్రా నాయకత్వంలో సోమ వారం నాడు సౌత్ వెస్టర్న్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ రాఘవేంద్ర ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులు దేశవ్యాప్తంగా డిమాండ్స్ దేను ఫిబ్రవరి 2, 2026న జరుపు కున్నారు. ఈ సందర్భంగా బెంగళూరు యశవంత్‌పూర్‌లోని ట్రాక్ మెషిన్ యూనిట్ జోనల్ బేస్ డిపో వద్ద టీ.ఏం. ఓ బ్రాంచ్ ఆధ్వర్యంలోనిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ సెక్రటరీ మనోహర్, ప్రెసిడెంట్ మురళీ మోహన్, ట్రెజరర్ ఎస్. ఎం.డి. గౌస్ బాషా నాయకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్. ఎం.డి. గౌస్ బాషా కొన్ని డిమాండ్లను లేవనెత్తారు. 01 జనవరి 2026 నుంచి అమలులోకి రావాల్సిన ఎనిమిదవ వేతన కమిషన్ (8త్ పే కమిషన్ కమిషన్) త్వరగా అమలు చేయాలన్నరు. పెరిగిపోతున్న జీవన ఖర్చులను భర్తీ చేయడానికి సౌకర్యవంతమైన జీవనం కోసం 50శాతం డియర్‌నెస్ అలవెన్స్ (ణూ)లిను బేసిక్ జీతంలో విలీనం చేయాలని కోరారు.ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్ చెల్లింపుపై ఉన్న సీలింగ్ తొలగించాలని రైల్వే ఉద్యోగులకు వైద్య సౌకర్యాల కోసం రెండు తల్లిదండ్రులనూ ఆధారితులుగా పరిగణించాలని కోరారు. ఈ నిరసన రైల్వే ఉద్యోగుల ఏకైక సంకల్పాన్ని, మెరుగైన వేతనాలు, భత్యాలు, సంక్షేమ చర్యల కోసం జరుగుతున్న పోరాటాన్ని ప్రతిబింబిస్తుందని అయన తెలిపారు. ఏఐఆర్ఎఫ్ జాతీయ స్థాయిలో ఈ అంశాలపై బలంగా కొనసాగుతున్న ఆందోళనలను మరింత బలోపేతం చేస్తోందని అయన తెలియజేసారు. ఈ కార్యక్రమంలో టీఏంఓ బ్రాంచ్ యూనియన్ అధికారులు, సూపర్‌వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో నో పెట్రోల్ - నో హెల్మెట్

# పక్కాగా అమలు చేయాలి...!

**- నిబంధనలు కఠినంగా పాటించాలి**
**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**





**అనంతపురం క్రైమ్ - సూర్య వాస్తవం :** హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ బంకుల్లో ఇంధనం నిరాకరించే "నో హెల్మెట్-నో పెట్రోల్" నియమం కఠినంగా అమలు చెయ్యాలని తెలిపారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్. ఫిబ్రవరి 1 నుండి ప్రారంభమైన నో పెట్రోల్, నో హెల్మెట్ అమలు తీరును జిల్లా కేంద్రంలో సోమవారం నాడు సాయంత్రం పరిశీలించారు. జిల్లా ఎస్పీ టవర్ క్లాక్ సమీపంలోని రెండు పెట్రోల్ బంకుల్లో ప్రత్యేకంగా గమనించారు. ఎంత వరకు అమలవుతుందో, ప్రజల నుండీ ఎలాంటి స్పందన ఉందో క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లా ఎస్పీ అందరూ రోడ్డుపై సురక్షితంగా ఉండేందుకు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ఈ నిబంధనల ప్రకారం కఠినంగా పాటించవలసిన అవసరం ఉన్నట్లు గుర్తు చేశారు. ప్రజలకి, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్స్ మరియు పెట్రోల్ బంక్ నిర్వాహకులకు ఈ నియమాలు పూర్తిగా పాటించాలంటూ జిల్లా ఎస్పీ సూచించారు. ప్రధానంగా రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ప్రాణ నష్టం జరిగేది ద్విచక్ర వాహన దారులకేనని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు వీధిన పడుతున్నా యని, వాహనదారుడు క్రమశిక్షణతో వాహనలు నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించుకోవచ్చని తెలిపారు. పెట్రోల్ బంక్ యజమానులు సామాజిక బాధ్యతగా నో హెల్మెట్ నో పెట్రోల్ అమలు చేయాలని, బంకలలో పని చేసే సిబ్బంది ద్వారా పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో సహ కరించాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్, టూటౌన్ సి.ఐ శ్రీకాంత్, పలువురు ఎస్సైలు, సిబ్బంది వెంట ఉన్నారు.

# 17న పీసీసీ అధ్యక్షురాలు షర్మిల కర్నూలు రాక

- పత్తికొండ, కోడుమూరు నియోజకవర్గాల్లో ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర
- ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర పోస్టర్ విడుదల చేసిన డిసిసి అధ్యక్షులు బి.క్రాంతి నాయుడు



**కర్నూలు – సూర్య వాస్తవం:** ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర పోస్టర్‌ను డిసిసి అధ్యక్షులు బి.క్రాంతి నాయుడు విడుదల చేశారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిలా రెడ్డి నేడు సోమవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యధావిధిగా కొనసాగించాలని కోరుచూ అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం నుండి ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర ప్రారంభిస్తున్న సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు బి.క్రాంతి నాయుడు, కాంగ్రెస్ నాయకులు ఉపాధి హామీ పరిరక్షణ పోస్టరు విడుదల చేసిన అనంతరం క్రాంతి నాయుడు మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ ఈ యాత్రలో భాగంగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండ, కోడుమూరు నియోజక వర్గాలలో యాత్ర సాగుతుందని ఈ యాత్రను కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం అనంతపురం జిల్లా బండ్లపల్లికి షర్మిలా రెడ్డి గారు చేపడుతున్న ఉపాధి హామీ పరిరక్షణ యాత్రకు సంఘీభావం తెలుపుటకు బయలుదేరి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఐఎన్టీయూసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ యన్ సి బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఏ సూర్య ప్రకాష్ రెడ్డి, ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఐ ఎన్ టి యు సి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ ఛైర్మన్ కే.రాఘువేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ హై, రంగస్వామి మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆక్రమణలను తొలగించండి

- మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన హిందూ సంఘం నేతలు



**పులివెందుల – సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని కే.వేలమవారిపల్లె శివాలయం పరిసరాల్లో అలాగే పులివెందుల పట్టణంలోని స్థానిక తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ప్రాంతంలో ఆక్రమణలను తొలగించాలని మున్సిపల్ కమిషనర్ ముని కుమార్కు హిందూ జేఏసీ కన్వీనర్ కొప్పుల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు కొంగనపల్లె మురళి మోహన్ ,జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వశీగళ గోవర్ధన్ రెడ్డి, హిందూ సంఘ నేతలు శ్రీకాంత్ తదితరులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వారు గ్రీవెన్స్ కార్యక్రమం సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు చేస్తూ, రోడ్డును కూడా ఆక్రమించుకున్నారని కె.వేలమవారిపల్లెకు చెందిన కొంతమంది వ్యక్తులు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులు పేర్కొన్నారు. అంతేకాక తమకు సంబంధం ప్రభుత్వ బంజరు భూములను, ఎలాంటి ప్రభుత్వ డీకేటి పట్టాలు లేకపోయినా అక్రమంగా ఆక్రమించి రహదారిని మూసి వేస్తున్నారని వారు ఆరోపించారు. గ్రామస్తులు రోడ్డు నిర్మాణ విషయమై వారిని ప్రశ్నించగా వారు ఎవరొచ్చిన ఏం చేయలేరని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే ఎదురుగా తూర్పు వీరాంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ఇంటి వారు ఆలయ ప్రాంతంలో ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, మురుగునీటిని బయటకు వదులుతున్నారని పేర్కొన్నారు. ఈ రెండు సమస్యలను తక్షణం పరిష్కరించాలని లేకపోతే ధర్నా కార్యక్రమం చేపడతామని వారు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మునికుమార్ మాట్లాడుతూ తక్షణ మీ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు హిందూ నాయకులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ రద్దుకు 12న దేశవ్యాప్త సమ్మె

- ఈఓకు నోటీస్ అందించిన గ్రామపంచాయితీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్



**పామిడి – సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా పామిడి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అందరు కలిసి గ్రామపంచాయతీ ఈఓకు లేబర్ కోడ్ రద్దు చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 12న జరుగుతున్న దేశవ్యాపిత సమ్మెలో పంచాయితీ కార్మికులు పాల్గొంటున్నారు. అందుకు సంబంధించిన సమ్మెనోటీసు.. కేంద్ర ప్రభుత్వం కార్మిక సంస్కరణల పేరుతో తీసుకొచ్చిన లేబర్ కోడ్స్'ను దేశ వ్యాప్తంగా అమలు చేయడానికి ఉత్తర్వులు జారీచేసింది. కార్మికుల ప్రయోజనాలకు ఈ లేబర్కోడ్స్ విఘాతం కల్గించి పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చుతాయి. కార్మికులు బేరసారాలాడే శక్తిని నిర్వీర్యం చేయడం. యూనియన్లు పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిరాకరిస్తున్నాయి. పనిగంటల పెంపు, మహిళలతో రాత్రి పూటలందు పనిచేయాలనే విధానాలు కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టబద్ధమైన హక్కులను నిరాకరిస్తున్నాయి. కోట్లాది మంది కార్మికులను కట్టుబానిసలుగా మార్చే లేబర్ కోడ్స్‌కు మన రాష్ట్రంలోని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బలపరుస్తున్నది.గ్రామ పంచాయితీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, ఎన్ఎంఆర్ లకు నెలల తరబడి జీతాలు బకాయిలున్నాయి. గత 8 ఏళ్ళుగా జీతాలు పెరగక పోవడం, నిత్యం పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు, చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం లేబర్ట్స్ రద్దుకోసం సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్టియుసి తదితర కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న దేశవ్యాపిత ఒక రోజు సమ్మెలో, గ్రామ పంచాయితీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, జీతం పెంపుకోసం, ప్రభుత్వమే వేతనలు చెల్లించాలని, పి.ఎఫ్., ఇ.ఎస్.ఐ., తదితర డిమాండ్ల పరిష్కారానికి సమ్మెలో పాల్గొంటున్నారు. ఈవోకి నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులందరూ పాల్గొన్నారు.

# 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీలు పాల్గొనాలి

- ఐసిడిఎస్ కార్యాలయ అధికారులకు సమ్మె నోటీసు అందించిన సిఐటియు, ఏఐటియుసి కార్మిక సంఘం నాయకులు



**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం:** ఈనెల 12వ తారీఖున దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మె జరుగుతున్న సందర్భంగా పత్తికొండ పట్టణంలోని స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో సోమవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ త్రివేణికి సిఐటియు, ఎఐటియుసి నాయకులు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి కారుమంచి, మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించే 12వ తారీకు సమ్మెలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపు నిచ్చారు. అంగన్వాడి టీచర్లను ఆయాలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా దించాలని సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలకు సంబంధించిన అనేక డిమాండ్లను పొందుపరిచామని నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ప్రాజెక్ట్ అధ్యక్షురాలు చిట్టెమ్మ, గోపాల్, ఏఐటీయూసీ కాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికులు 12న సమ్మెలో పాల్గొనండి

- ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజం ఖాన్ పిలుపు

**పత్తికొండ టౌన్ – సూర్య వాస్తవం :** ఆర్టీసీ కార్మికులు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఎస్డబ్ల్యూఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజం ఖాన్ పిలుపునిచ్చారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని స్థానిక ఆర్టిసి డిపో ముందు కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పత్తికొండ మండల సిఐటియు కార్యదర్శి ఎం రవిచంద్ర అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యు ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆజం ఖాన్ సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, మాట్లాడుతూ ఏపీ ఎస్ ఆర్ టి సి స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆర్టిసి యాజమాన్యానికి ప్రభుత్వానికి జనవరి 23న సమ్మె నోటీసు జారీ చేసిందని 12న సమ్మెలో ప్రతి ఒక్క ఆర్టీసీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయా లన్నారు. ప్రభుత్వం కార్మికులకు కొద్దిపాటి ఉపశమనాన్ని భద్రతను కల్పించే 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోర్టులను తెచ్చిందని వాటిని వెంటనే రద్దుపరిచి 29 చట్టాలను అమలులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు జయప్రకాశ్ రెడ్డి, ఆర్టీసీ మెకానిక్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగ శివ పార్వతి కల్యాణం





**పామిడి – సూర్య వాస్తవం:** మహాశివరాత్రి పరమశివుడు శక్తితో ఏకమయ్యే అత్యంత విశిష్టమైన దివ్య పుణ్య ఘడియలో శివపార్వతుల కళ్యాణం చేయించడం ద్వారా దాంపత్య జీవితం పవిత్రమై, కుటుంబ బంధాలు బల పడతాయని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ కళ్యాణ దర్శనం ద్వారా వివాహ అడ్డంకులు తొలగి, అన్యోన్యత, శాంతి మరియు శుభమంగళాలు స్థిరపడుతాయని విశ్వసిస్తారు. ఈ అరుదైన మహాపుణ్య అవకాశాన్ని పామిడిలో భోగేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. శివమాల దారులు ప్రతి ఏటా మాఘమాసం మూడవ సోమవారం ప్రసన్న పార్వతి అమ్మవార్ల కల్యాణం చేస్తారు. సన్నాయి వాయుధ్యాలు, రామేశ్వర శర్మ, జగదీశ్ స్వామి అనిల్ స్వామి వార్ల కళ్యాణ తంతు నిర్వహించారు. వందలాది మంది భక్తుల నడుమ కల్యాణం చేశారు. వచ్చిన వారందరికీ అన్న ప్రసాదవితరణ గావించారు. ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.

# అంబటిపై హత్యాయత్నం.. జైలుకు పంపించడం హేయమైన చర్య

- అంబటి రాంబాబుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించిన బలిజ సంఘం నేతలు



**పులివెందుల – సూర్య వాస్తవం:** మాజీ మంత్రి, కాపు నేత అంబటి రాంబాబు పై జరిగిన దాడిని పులివెందుల కాపు నేతలు ఖండిస్తూ ఈ కుట్ర వెనుక ఉన్న వారిపై ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కాపు నేత నాయకులు మాట్లాడుతూ తిరుమల లడ్డూ ప్రసాదంపై ఉన్న వివాదం గురించి మాట్లాడి నందుకు అంబటి పై హత్యాయత్నం చేస్తూ, ఇంటిని పూర్తిగా ధ్వంసం చేసి తిరిగి ఆయన పైనే కేసు పెట్టి జైలుకు పంపించడం హేయమైన చర్య ప్రభుత్వ తీరును ఎండగడుతూ వాస్తవాలను ప్రజలకు తెలియచేయడాన్ని కూడా అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ వారు దాడులు చేయడం దారుణమని విమర్శించారు. ఇప్పుడు జరుగుతున్న ప్రతి పరిణామానికి చంద్రబాబు లోకేష్ బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు ప్రభుత్వంలో జరుగుతున్న దాష్టికాలను ప్రజలంతా చూస్తున్నారని, ఇప్పుడు మీరు చేస్తున్న చర్యలకు, మాటలకు, చేష్టలకు ప్రతి చర్య తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు ఆలయ ఛైర్మెన్ బ్యాటరీ ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గాజుల జయకుమార్, ఐటీ వింగ్ నాయకులు శివ, యూత్ నాయకులు మహీధర్, బెల్దారి సంఘం నాయకులు పెద్ద వీరయ్య పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )